ఔషధములు, హెయిర్ ఆయిల్సు, సిరాలు, స్నో వగైరాలకు
అన్ని రకాల గాజుసీసాలు ముఖ్యముగా తైలములకు
'ప వ' సీ సా లు
సరసమయిన ధరలకు దొరుకును.
ది జనరల్ యేజన్సీస్,
61, సిల్వర్ జూబిలీ పార్కు రోడ్, చెంగుహూరు సిటీ.
Agents for:—SRI DURGA GLASS WORKS,
(Mysore State- & Nizams Dominions.)

Reg. No 1118. విడిపత్రిక అణ్ణార.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. TUESDAY, 22-2-1944 No. 272

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు సమ్మతమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్నబజార్, పి. టి. మద్రాసు.

"నాయకుల నిర్బంధంలోనే వుంచితే దేశంలో అసంతృప్తి అధికమవుతుంది"

రాజప్రతినిధి ప్రసంగంవల్ల పరిస్థితి మరింత విషమించవచ్చును

బ్రిటిష్ ప్రధాని ఆందోళన

డెర్బిషైరు ఎన్నికలలో ప్రభుత్వఅభ్యర్థి వోటమి

పార్లమెంటులో తిరిగి 'విశ్వాసప్రకటనా' తీర్మానం!

(ప్రత్యేకవిలేఖరి)

లండను, ఫిబ్రవరి 20:—

హార్టింగు టన్ ప్రభువుపై పశ్చిమ డెర్బీషైరు ఎన్నికలలో కలిగిన దారుణ పరాజయం పార్లమెంటు టోరీ సభ్యులలో చాలా నిరుత్సాహాన్ని కల్గించింది. ఇటీవల జరిగిన నాలుగు ఉప ఎన్నికలలోనూ ప్రభుత్వపక్షమునకు కలిగిన పరాజయము పరిణామము ఎలా వుంటుంది అనే విషయమై అనేక మంది అనేక విధాల అనుకుంటున్నారు. పార్లమెంటులో జరుగనున్న యుద్ధ చర్చా సందర్భమున ప్రధాని చర్చిలుగారు మంత్రి వర్గమునందు విశ్వాసమును తెలియచేయవలసిందని పార్లమెంటును కోరవచ్చునని కూడా అనుకుంటున్నారు. తానూ, ఉప ప్రధాని ఆట్లీ ఇద్దరూ ముఖ్యంగా హార్టింగుటన్ అభ్యర్థిత్వమును బలపరచిరి. అయిననూ ఆయన వోడిపోయినాడు. ఈ ఫలితం ప్రజాభిప్రాయం మీద ఎలాంటి పరిణామాన్ని తీసుకువస్తుందనే విషయమై చర్చిలుగారు చాలా కలవరపడుచున్నారు.

కామన్ వెల్త్ పార్టీ నాయకుడు సర్ రిచర్డు ఆర్లండ్ గారు డెర్బీషైర్ ఉప ఎన్నికల ఫలితాన్ని గురించి ఇలా వ్యాఖ్యానం చేసినారు. "కొయలిషన్ మంత్రివర్గంలోనూ, తమకు ప్రాతినిధ్యం వహింపజాలని ఈ తొమ్మిదిసంవత్సరాల పార్లమెంటులోనూ ప్రజలు విసుగెత్తిపోయినారు."

హాలిఫాక్సు ధోరణి

క్విబెక్ శాసనసభ అసమ్మతి

లండను, ఫిబ్రవరి 20:—

ఇటీవల హాలిఫాక్సు ప్రభువు గారి "క్రొత్తప్రమాదకరధోరణి"యెడ అసమ్మతిని తెల్పుచూ క్విబెక్ శాసనసభ ఏకగ్రీవంగా ఒక తీర్మానమును చేసింది. కనడా, డిమెన్సా, బ్రిటిషాంగ వ్యవహారములందు ఇతర బ్రిటిషురాజ్యములలో చేరవలెనను ఫ్రెంచి-కనాడియన్ యభిప్రాయమునే ఈ తీర్మానం ప్రతిఫలింపచేయుచున్నది.

(ప్ర. వి.)

19 జపాను నావలముంపు

అమెరికను నౌకా ప్రకటన

వాషింగటన్, ఫిబ్రవరి 20:—

ట్రక్ అను దేవులో 19 జపాను నావలు ముంచబడెనని అమెరికను నౌకా ప్రకటన తెలుపుచున్నది. 201 జపాను విమానాలు కూడా నాశమయ్యెను. ఇంకా 7 నావలు బహుశా మునిగియుండవచ్చును. 50 శత్రు విమానాలకుపైగా కెడిపోయెను.

మూడు శత్రుజలాంతర్గాముల ముంపు

లండను, ఫిబ్రవరి 20:—

అట్లాంటికు సముద్రంనుండి జిబ్రాల్టరు జలసంధి దాటుగా వల్ల ప్రయత్నించిన మూడు శత్రు జలాంతర్గాములను బ్రిటిషు కోస్తా విమానాలు అటకాయించి ముంచెను. ఈ జలాంతర్గాములతో పోరు అపుడపుడు 11 నాళ్ల వరకు సాగెను. ఇంకా కొన్ని శత్రు జలాంతర్గాములు కూడా పాడైనవని అధికారప్రకటన తెలుపుచున్నది.

రాయిటరు.

జర్మనుల విజృంభణ వైఫల్యం

అంజియోవద్ద జయప్రదమగు మిత్రబలముల ఎదురుదాడులు

లండన్, ఫిబ్రవరి 19:—

ఆల్బానోనుండి ఆంజియోకువెళ్లే ముఖ్యమైన రహదారిపై జర్మనులు తీసిన దెబ్బ తాత్కాలికంగా విఫలమైనది.

ఎదురుదాడులను వరస వరసనే సాగించి కాస్త్రోసెట్టోకు రెండుమైళ్ల దక్షిణంగా వున్న ప్రదేశానికి అమెరికన్, బ్రిటిషు సైన్యములువచ్చి చేరినవి.

జర్మనులిక వేయబోయే కొత్తఎత్తుగడను మిత్రసైన్యములు ఎదురు చూస్తున్నవి.

ఆంజియోలో పంచమ సైన్యరంగం పరిస్థితి అభివృద్ధి జెందినది.

ఉభయపక్షములు గత 24 గంటలలో టాంకులు, కాల్బలములు ప్రయోగించి, ఫిరంగుల సహాయంతో, ఘోరయుద్ధం సాగించినవి. శత్రుసైనికులు చాలమంది గాయపడిరి; మరణించిరి.

కస్సీనోలో, పట్టణానికి తూర్పున శత్రుబలములపై మిత్రసైన్యములు ఒత్తిడి సాగిస్తున్నవి.

అష్టమ సైన్యరంగంలో గస్తీదళములు సాగుచున్నవి.

వేవెల్ ఉపన్యాసం: సర్ సప్రూ విమర్శ

"రాజప్రతినిధి ప్రసంగం కొన్ని అంశములందు అమిత ఆశాభంగకరంగా వుంది." అని సర్ తేజబహదూర్ సప్రూ గారు వేవెల్ ప్రభువు శాసనసభల సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగంమీద తమ యభిప్రాయాన్ని ప్రకటించారు. దేశంలో అధికంగా వ్యాపించి యున్న అసంతృప్తి సంగతి బ్రిటిష్ప్రజలకు తెలుసునా అని సప్రూగారు ప్రశ్నించుచున్నారు.

ప్రజల్లో అనుమానాలు

నాయకులను విచారణ లేకుండా నిర్బంధంలోనే వుంచితే దేశంలో అసంతృప్తి నిరంతరంగా వుంటుంది. నిష్పక్షపాతంగ విచారణ జరిపించడానికి ప్రభుత్వానికి సాహసం చాలదని ప్రజలకు గల అనుమానాలు గట్టి పడతవి.

'మంత్రి' కాదు ప్రధానం

మంత్రిమండలిలో ఎంతమందివున్నారు అన్నది కాదు ముఖ్యాంశం. వారు చలాయించగల అధికారం ఏ మాత్రం అన్నది ముఖ్యం. ఇండియా గవర్నమెంటులో వైస్రాయి కార్యవర్గంలోని వారికిగల పెత్తనం పలుకుబడి శూన్యం.

మార్గం ఏది?

రాజప్రతినిధి అందర్నీ ఏకం కమ్మంటారు. బాగుంది. కాని దేశపరిస్థితి అంతట్నీ సమాలోచించుకొని అందరూ ఏకాభిప్రాయానికి రావడానికి అవకాశం కల్పించనిదే ఏకీభావం కుదిరే మార్గం ఏది?

అలహాబాదు, ఫిబ్రవరి 20:—

"వైస్రాయి ప్రసంగం కొన్ని అంశములందు అమితఆశాభంగకరంగావున్నది. దేశంలో పరిస్థితి దానివల్ల ఎంతమాత్రమూ అభివృద్ధి జెందదు. పైపెచ్చు పరిస్థితి మరింత విషమించవచ్చును." అని సర్ తేజబహదూర్ సప్రూగారు నేడు వేవెల్ ప్రసంగంపై వ్యాఖ్యానించిరి.

వైస్రాయిప్రసంగంలో నిషిద్ధవిషయములు మాత్రమే స్పష్టీకరింపబడినవి; అభిభాషణ నిర్మాణాత్మకం కానందున, భారత దేశంలో వివిధపక్షములకు సామరస్యం, దేశానికి రాజ్యాంగ ప్రణాళికను సిద్ధంచేసే టందుకు సమాధానం కుదరడం మునుపటి కన్న మరింత కఠినంకాగలదని సప్రూగారు తెలియజేసిరి. (2-వ పేజీ చూడుడు)

రష్యాకు సామ్రాజ్యకాంక్షలేదు

మధ్య యూరప్‌లో పెత్తనం నేను కోరను

మార్షల్ స్టాలిన్ అభిప్రాయం



లండను, ఫిబ్రవరి 20:—

"పశ్చిమ యూరప్‌లో కిగాని మధ్య యూరప్‌లోకిగాని వ్యాపించాలనే ఆశ రష్యాకు లేనేలేదు అని మార్షల్ స్టాలిన్ మాస్కోలోని రాయబారవర్గ సభ్యులలో ఒకరికి చెప్పినారు" అని లండన్ అబ్జర్వర్ పత్రిక ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నారు.

"రష్యా యూరప్‌నంతనూ ఏలాలని ఎత్తువేస్తోందని కొన్నిచోట్ల ప్రచారమవుతూన్న అనుమానాలను ఎగతాళిచేస్తూ స్టాలిన్ ఇలా అన్నాడు: 'ప్రమాదములతో కూడుకొన్న ఆక్రమణమార్గమును అనుసరించుతానని అనుకునేవారు నావాస్తవిక దృష్టిని, సరిగ్గా అర్థంచేసుకోలేక పోయినారని చెప్పవలసివస్తుంది. హిట్లరును నన్ను సరిపోల్చేవారికి రాజకీయాలు ఏమీ తెలియవని చెప్పాలి.'

"రష్యా శత్రుణావసరములకు ప్రధానమైన మార్పులు తూర్పు యూరప్‌లో జరుగవలసి వుంది. అట్టి మార్పుల ననుసరించే స్టాలిన్ విధానం నిర్ణయింపబడివుంది. పోలిష్ సమస్య విషయమై శీఘ్రమైనంత త్వరలో మికోలజిక్ ప్రభుత్వంతో రాజీ కుదుర్చుకోవాలనీ, కర్జన్ లైనుకు పశ్చిమంగా ఉన్న పోలిష్ భాగాలు, అని విముక్తినొందిన మరుక్షణంలో యుద్ధానంతరం వరకూ ఆగకనే-పాలక వర్గమును ఏర్పాటుచేయుటకు స్టాలిన్ ఆశపడుచున్నాడు." రాయిటర్.

లీప్‌జిగ్‌మీద దారుణమైన విమానదాడి

బర్లిన్ పైతిరిగి బాంబులు

లండను, ఫిబ్రవరి 20:—

విమానమంత్రివర్గప్రకటన యిట్లు తెలుపుచున్నది.

నిన్నరాత్రి అనేక బ్రిటిష్ బాంబర్లు శత్రుస్థావరాలపైకి దాడిజేసెను. లీప్‌జిగ్ మీద 2300 టన్నులకు పైగా పెద్దప్రేలుడు బాంబులు చిచ్చుబాంబులు పడవేసెను. బాంబు దెబ్బలవల్ల కలిగిన పెద్దమంటలు అనేక అడుగులదూరం మేఘాలగుండా కన్పించుచుండెను.

మస్కిటోరకం విమానాలు, బర్లిన్ పట్టణమును, పశ్చిమ జర్మనీలోని లక్ష్యాలను బాంబుచేసెను. హాలెండు ఉత్తరప్రాంతం మీదకూడా మిత్రవిమానాలు దాడిజేసెను. శత్రుసముద్రములలో నీటిగనులు నాటబడెను. మనవిమానాలలో 79 కన్పించలేదు.

వెనుక 1943 డిశంబరు 3 వ తేదీ రాత్రి అనేక బ్రిటిషువిమానాలు లీప్‌జిగ్‌పై ఉగ్రమైన దాడి సాగించి 1500 టన్నులకు పైగా పెద్ద ప్రేలుడుబాంబులను పడవేసియుండెను. అపుడు 23 బాంబర్లు నష్టమయ్యెను. లీప్‌జిగ్ పట్టణం జర్మనీలో అయిదవ గొప్ప పట్టణం. వెనుక డిశంబరు 6 వ తేదీ దాడిలో లీప్‌జిగ్‌లో తయారైన అనేక శత్రువిమానాలు ఫాక్టరీలలోనే నాశమొనర్పబడెను. జర్మనీమీద జరిగిన దాడులలో నిన్నరాత్రి నష్టమైన 79 విమానాలే యింతవరకు గరిష్ఠ సంఖ్య అయియున్నది.

అఖిలపక్ష మహాసభ

పండిత మాళవ్యాతో చర్చలు

అలహాబాదు, ఫిబ్రవరి 19:—



అఖిలపక్ష మహాసభ జరిపే విషయమై బొంబాయి, పూనాలలో అనేక ప్రముఖులతో సంభాషణలు జరిపి వచ్చిన పండిత రాధాకాంత మాళవ్యాగారు, ఆ సంభాషణలను పండిత మాళవ్యాగారికి వివరించిరి.

పంజాబుకు చెందినరాజానరేంద్రనాథ్ గారు మాళవ్యాగారితో యీ వారాంతర్గ సంభాషణ జరిపిరి. సాయంత్రమున శ్రీ శ్రీ ప్రకాశ్ యం. యల్. ఏ. సర్దార్ నరర్మదా ప్రసాదు సింగు, రైరామచరన్ అగర్వాల్ గార్లు కూడా వారితో మాట్లాడిరి.

ఢిల్లీకి వెళ్లుచుండిన డా॥ శ్యామప్రసాదు ముఖర్జీగారు కూడా యీవారాంత ఉదయం అలహాబాదు స్టేషనులో మాళవ్యా మనుమడగు శ్రీధర మాళవ్యాకు అఖిలపక్ష సమావేశంగూర్చి తన అభిప్రాయాలను తెలిపిరి. డా॥ ముఖర్జీగారు కలకత్తాకు తిరిగి వెళ్లేటప్పుడు అలహాబాదులో దిగి పండిత మాళవ్యాగారిని బహుశా కలుసుకొంటారని తెలుస్తున్నది. అ. ప్రె.

"స్వేచ్ఛలేని జీవితము వ్యర్థం"

ప్రజల్లో స్వాతంత్ర్యపిపాసను పెంపొందించండి

ఆర్యన్‌కాంగ్రెసులో శ్యాంప్రసాద్ ముఖర్జీగారి అధ్యక్షోపన్యాసము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:—

అఖిలభారత ఆర్యన్ కాంగ్రెసు వార్షిక సమావేశము నేటి సాయంకాలము డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారి అధ్యక్షతక్రింద ప్రారంభమాయెను. ఉదయము స్టేషనువద్ద ఆర్యసమాజ కార్యకర్తలు, వాలంటీర్లు, వేలారుమంది ప్రజలును అధ్యక్షులకు ఘనమైన స్వాగతమిచ్చిరి. అక్కడినుంచి వారిని ఏనుగుమీద పెద్ద ఊరేగింపుతో మహాసభ సమావేశము కొనున్న 'ఆర్యనగరు'కు తీసుకొని వెళ్లిరి. ఈ ఆర్యన్ కాంగ్రెసుకు విజయమును కోరుచు యం. ఆర్. జయకరు, సర్ జె. పి. శ్రీవాస్తవా, డా॥ మూంజీ మొదలైనవారు సందేశములు పంపిరి.

అధ్యక్షోపన్యాసము

తరువాత సాయంకాలము మహాసభ సమావేశమాయెను. భారత స్వాతంత్ర్యమును గురించిన మూలసూత్రములతో మనస్ఫూర్తిగా ఏకీభవించుచున్న అన్నిపక్షములవారును, అన్నివర్గములవారును కలిసి యేకముగా దేశమందంతట జాతీయ ప్రతిఘటనకు పూనుకొనవలెనని నొక్కివక్కాణించుచు ముఖర్జీగారు తమఅధ్యక్షోపన్యాసము నిట్లు సాగించిరి: "భారత దేశాభివృద్ధిని, భారత స్వాతంత్ర్యమును అభిలషింపని పక్షముల వెంట, వ్యక్తులవెంట బడి, వారి నాయకుల చేతులలో కీలుబొమ్మలై, దేశమును శాశ్వత దాస్యములో బంధించివేయుటకు మనము ప్రయత్నింపరాదు చూచుటకు చిన్నగానైనను, అనామకముగానైనను ఉన్నప్పటికిని సమష్టిగా ఏకీభవించినచో బలవంతమై, అపార శక్తివంతములు కాగలిగిన పక్షములును, వర్గములును వేలే ఎన్నో ఉన్నవి. మన స్వాతంత్ర్యసమరములోని మూలసూత్రములను, మరతులను ఏమరకుండ వారందరును ఒక అఖిలభారత జాతీయప్రతిఘటనను సాగింపవలసియున్నారు. జాతీయ పునర్నిర్మాణము, తక్షణ సమస్యాపరిష్కారము, ఇతోధికమైన సౌహార్దన్నేహాలు మొదలైన సంగతులనుగురించి వారు పట్టుదల పూనవలెను.

సంఘీభావ, స్వాతంత్ర్య ప్రేమను వ్యాపింపజేయుడు

తరువాత, దేశమును ముక్కలుముక్కలుగా విభజించుటకు దినదినాభివృద్ధిగ సాగుచున్న ఉద్యమమును ఎదిరించి పోరాడవలసియున్నది. దేశములోని ప్రజాజీవితములో హిందువుల ప్రాబల్యమును, జాతీయభావములను భంగింపజేయ వలెనను ఉద్దేశ్యముతో వ్యవహరించుచున్న మన పాలకజాతి నుండి మనలను మనము జాగ్రత్తగా, మెలకువతో కాపాడుకోవలసియున్నది. ఇతరదేశములందలి మహాపురుషులతో సరిపోల్చగలిగిన

2-వ పేజీ చూడుడు

శ్రీ యల్. యన్. పాణిగ్రాహిగారిపై కేసు కొట్టివేయబడెను

శ్రీకాకుళం, ఫిబ్రవరి 19:—

బర్మాకాందిశీకుల రక్షణసంఘములను స్థాపించి సదరు సంస్థకు కార్యదర్శిగా వ్యవహరించి అనేకవిధముల శరణార్థుల సేవచేయుచున్న శ్రీ యల్. యన్. పాణిగ్రాహిగారిపై 182 ఐ. పి. సి. క్రింద సోంపేట తాలూకా పూర్వపు తహసీలుదారుగారగు శ్రీ కె. సింహాద్రిరావుగారు కేసును శ్రీకాకుళం ఎడిషనలు ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగారగు శ్రీ బదవరాజుపంతులుగారి యెదుట దాఖలుచేసియుండిరి. బర్మా కాందిశీకుల సంఘ కార్యదర్శి హోదాలో పాణిగ్రాహిగారు స్థిరాస్తియున్న కాందిశీకులకు ఇండియా గవర్నమెంటువారు ఏర్పరచిన ధన సహాయ ప్రణాళికక్రింద ఎడ్వాన్సు యిప్పించుటకు ప్రయత్నించెనను నేరారోపణచే యబడెను. ప్రభుత్వపక్షమున తహసీలుదారు, రెవిన్యూ యిన్‌స్పెక్టరుగారగు డి. ముకుందరావుగారు, బారువ పేట ఎస్టేట్లు మాల్కువారిస్, మేనేజర్లు, సదరు గ్రామకరణములు విచారింపబడిరి. డిఫెన్సుపక్షమున తాత్కాలిక కార్యదర్శిగా వ్యవహరించిన కె. నరసయ్యగారు, సంఘసభ్యులగు జి. సూర్యనారాయణగారు కేసులో ఉదాహరింపబడిన పదిమంది కాందిశీకులు విచారింపబడిరి. కోర్టుపక్షమున సోంపేట తాలూకావారు సీటును మస్తాన్ శ్రీ సదాశివరావుగారు వచ్చిరి. విశాఖపట్టణం జిల్లా లేబరు ఆఫీసరుగారగు శ్రీ పి. రాజగోపాలరావుగారు హాజరుకాలేదు. విచారణ పూర్తిఅయినతర్వాత కాకినాడ మకాంలో 16 తేదీన ముద్దాయిపై కేసు కొట్టివేయబడెను.

లెనిన్ గ్రాడ్ రంగంలో రష్యనుసేనల విజయం

పోలండు సరిహద్దునుంచి ఖెర్సన్ వరకు సైన్యసమీకరణ

మాస్కో, ఫిబ్రవరి 20:—

షిపెటోవ్కా 1939 పోలండు సరిహద్దు సమీపం నుంచి డ్నీపర్ నదికి ఎదురుగా ఖెర్సన్ వరకు రష్యనులు తమ బలములను చేర్చుచున్నారు. కోర్సన్ వద్ద దెబ్బతిన్న జర్మన్ జనరల్ మాన్‌స్టీన్ తిరిగి కోలుకోకుండా ఇక్కడ దెబ్బతీయవలెనని రష్యనుల సంకల్పం.

ఈపర్యాయం రష్యను బలములు ఛీనీ దెబ్బలమూలమున క్రిమాయ్ రాగ్, ఒడెస్సా-లోవ్ రైల్వేలను శత్రువులు కోల్పోయి పారిపోవలసి వుంటుంది. వాతావరణం పూర్తిగా సానుకూలమైనంతవరకు రష్యనులు వేచియుండరని కూడా తెలుస్తున్నది.

ఉత్తరరంగంలో నోవోగ్రాడ్ వద్ద రెండు జర్మను కాల్బల దళములు తరుమబడినవి. చాలా శత్రుసామగ్రి పట్టుబడింది. శత్రు సైనికులనేకులు ఖైదీలుగా చిక్కిరి. ఇల్మెన్ సరస్సుకు దక్షిణాన జర్మనులు చాల ఆయుధములను సామగ్రిని విడిచిపెట్టివెళ్లిరి. అనేక జర్మను రక్షణ స్థావరములను తప్పించి రష్యను దళములు పురోగమిస్తున్నవి.

లూగాకు దక్షిణాన నైరృతిన రష్యను సేనలు అనేక జనపదములను ఆక్రమించినవి. లూగా-స్కోవ్ రైల్వేలోని జపోల్స్కీని రష్యనుబలములు ఆక్రమించినవి.

లెనిన్ గ్రాడ్ ప్రాంతంలో కేంద్రభాగంలో ఉపోర్-నోవ్ అనే ప్రదేశాన్ని రష్యను బలములు ఆక్రమించినవి.

లండనుమీద శత్రువిమానదాడి

లండన్, ఫిబ్రవరి 20:—

శత్రువిమానాలు కొంత ఎక్కువ సంఖ్యగా వచ్చి బహుశ శనివారం మంటలు లేవదీయుటకు అవలంబించిన ఎత్తులను మళ్లీ సాగించెను. అనేక చోట్లలో శత్రు విమానాలు చిచ్చుబాంబులను పడవేసెను.

ఆదివారం రాత్రి లండను ప్రాంతంలో విమాన దాడి హెచ్చరిక వినిపించెను. వెంటనే విమానధ్వంసకశతఘ్నులు విశేషముగా అగ్ని గోళములను గుప్పించెను. శత్రు విమానాలు లండను ప్రాంతములో బాంబులను పడవేసెను.

కుట్టుపనివాండ్రు కావలెను
ప్రజలకు దుస్తులను తయారుచేయుటకుగాను చెక్కు కుట్టు యంత్రములతోసహా కుట్టుపనివాండ్రు కావలెను. ఉదయము 8 గంటలు మొదలు 10 గంటలవరకు ఈ దిగువ ఎడ్రసుకు స్వయముగా వచ్చి సంప్రదింపవచ్చును.
No. 3, BISHOP WALLER AVENUE WEST,
Mobrays Road, Madras.

కావలెను

చౌల బన్నులు గల ఒక వర్క్‌షాపులో ఫోర్‌మాన్‌గా పనిచేయుటకు, లోగడ అనుభవమున్న ఒక మోటార్ కార్ మెకానిక్కున్ను, మోటార్ కార్ డైనమో వైండింగువగైరాలలో, లోగడఅనుభవమున్న ఒక యులెక్ట్రీషియను, కావలెను. ఎంతి తక్కువ జీతము కావలెనో తెలుపుచూ, యోగ్యతాపత్రముల నకళ్లతో దరఖాస్తులు పంపుకొనుడు.

Chittoor Motor Transport Co, Ltd., Chittoor P. O. & Dt

నోటీసు

బెజవాడ మునిసిపాలిటీలో 1944-45 సం॥నకు మార్కెట్లు, వధశాల, కాస్టు స్టాండ్, బస్‌స్టాండ్, కృష్ణా పుష్కరాలకు ఫీజులు, అద్దెలు వసూలుచేసికొను హక్కు 6-3-44 తేదీ మధ్య 2 గం॥లనుండి మునిసిపల్ ఆఫీసులో వేలము వేసి అమ్మబడును.

1944-45 సం॥నకు కావలసిన స్టేషనరీ, ప్రింటింగుపనులు, చిల్లరవస్తువులు, జొన్నలు, ఉలవలు, పొన్నచూప్పు, వరిగడ్డి, నువ్వుల నూనె, నువ్వుల నూనెపిట్లు, ఆయుర్వేద యునానిమందులు, పచ్చిమూలికలు, పెత్తబండ్లకు విడిభాగాలు సప్లయిచేయుటకు టెండర్లు 15-3-44 సా॥ 4 గం॥ల వరకు తీసికొనబడును. వివరములు మునిసిపల్ ఆఫీసువద్ద తెలిసికొనవచ్చును.

(సం.) ఏ. రాఘవరెడ్డి,
కమీషనరు

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణములోను యేజంట్లుకావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు, పోస్టేజికి, ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. 2 (2-56)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO
R. B. 330, LAHORE.

తేనె

పిన్నలకు, పెద్దలకు ప్రకృతిసిద్ధమైన టానిక్
ప్లాంటర్సు కాఫీ ప్రాపగాండ,
గుంటూరు - ఆంధ్రదేశమంతటా బ్రాంచీలు కలవు.

'శ్రీ గణపతిస్' జ్వరహరి

చలిజ్వరము, వంతుజ్వరము (మలేరియా) పట్టువిడుపుగల సర్వజ్వరములను, రెండు, మూడు దోసులకే కుదుర్చు ఔషధరాజము. వెల: 1 ఔన్సు సీసా 1-కి రు. 1/-. వి. పి. ఛార్జీలు ప్రత్యేకము. ప్రతిపూరికి ఏజంట్లు కావలెను. వివరములకు నేడే వ్రాయుడు.

డాక్టరు పూట్ల పాపయ్య,
శ్రీ గణపతి ఔషధాలయ,
చేబ్రోలు, గుంటూరుజిల్లా. బ్రాంచి: చీరాల.

నవయౌవనము

భార్యపుట్టికి, బాలశక్తికి రమణవిలాసిని యుక్తమైనదందు వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితసుఖం కల్గించును. డబ్బా రు. 1. మదనమంజరీఫార్మసీ, 184, చైనాబజారు, మద్రాసు. ఏజంటు:—రాధా మెడికల్ స్టోర్సు. రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు. పాలకొల్లు:—బాంబే ప్రేసింగ్ కంపెనీ. తాడేపల్లి:—నేబీబు డాక్టర్, పాడకొలునారు. బళ్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, రంగిబజారు. తిరుపతి:—త్రివేణి మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్ ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

కాస్మో ఉపయోగించు అన్నిరోగములు నివారింపబడును
ప్రసూతి, ఉష్ణము, మనోవ్యధ, పిల్లలు, పక్షవాతము, పక్షవాతము
40 మాత్రలపెట్టె 1-2-0
శాంపిల్ ప్యాకెట్ 0-1-0
ఆశ్చర్యముగా వాడవచ్చును
స్టాకిస్టు, ట్రావెన్‌కోరు వైజెంబుకెమికల్సు, మలే కెమికో బెజవాడ. మద్రాసు: బాలాచలం శేషగిరి అండ్ కో. త్రిచికెన్.

కాశ్మీర్ దగ్గులు అమోఘనివారిణి

ప్రకటన

రేపు మహాశివరాత్రి పండుగ యగుటచే, ఆంధ్రపత్రిక వెలువడదు.

మేనేజరు.

గంటల పంచాంగం

స్వభాను సం॥ మాఘ బ॥ త్రయోదశి 1944 సం॥ ఫిబ్రవరి 22 మంగళవారం

మం॥ త్రి॥ మ 1-42 శ్రవ రా 2-51 వర్జ్యం ఉ 8-8 ల 9-38 కు మహాశివరాత్రి.

బ॥ చతుర్దశి ఫిబ్రవరి 23 బుధవారం

బు॥ చతు ఉ 11-25 ధని రా 1-12 శే. వర్జ్యం ఉ 8-3 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మాఘ బ॥ త్రయోదశి
మంగళవారము

గుణపాఠం

కాంగ్రెసు నాయకుల విడుదలను నిరాకరిస్తూ, భారత సమస్యా పరిష్కారానికి శాశ్వతంగా తాళం బిగిస్తూ, కేంద్రశాసనసభలో రాజప్రతినిధి చేసిన ప్రసంగం అతివాదులకే గాక, మితవాద నాయకులైన సర్ తేజ్ బహదుర్ సప్రూ, సర్ చిమన్‌లాల్ సెతల్‌వాడ్ ప్రభృతులకు కూడా తీరని ఆశాభంగం కలిగించింది. రాజప్రతినిధి సంభాషణ జరిగిన రెండు మూడురోజుల లోపలనే బ్రిటిషు పార్లమెంటుకు వెస్టు డర్బీ నైరునుంచి జరిగిన ఉపయెన్నికలో ప్రభుత్వపక్షపు అభ్యర్థి హార్టింగ్టన్ ప్రభువు, స్వతంత్ర స్వామ్యవాది ఛార్లెసు వైటుగారి చేత వోడిపోవటం గమనించదగిన విషయం. బ్రిటిషు ప్రధానామాత్యుడు చర్చిలూ, కార్మికపక్షనాయకుడూ, ఉపప్రధాని అయిన అట్లీగార్లు భయులు స్వయంగా బలపరచినప్పటికి కూడా కన్సర్వేటివు అభ్యర్థి 4561 వోట్ల భేదంతో పరాభూతుడవటం చర్చిలు కూ వారి అనుయాయులకు విచారాన్నీ ఆశ్చర్యాన్నీ కలిగించి వుండాలి. ప్రభుత్వ అభ్యర్థిని వోడగొట్టిన ఛార్లెసు వైటు భారతస్వాతంత్ర్యం, గాంధిజీ విడుదల అను ప్రధాన సమస్యలను రెంటినీ ఆధారంగా జేసుకొని ఈ ఎన్నికలో గెలుపొంది వుండటం బ్రిటిషు ప్రజలకేగాక, చర్చిల్ మంత్రివర్గానికంతటికీ కనువిప్పుగా వుండక తప్పదు. సర్ తేజ్ బహదర్ సప్రూగారన్నట్లు భారత శాసన సభలో వేవెల్, మాక్సువెలుగార్లు చేసిన గంభీరోపన్యాసాలు చర్చిల్, ఎమెరీగార్ల ఎరుకలేకుండా జరిగివుంటం అసంభవం. వాదధోరణిలో ఒకింత తరతమ భేదమున్నప్పటికీ అసలు సారాంశాన్నిబట్టి చూచినట్లయితే రాజప్రతినిధి, హోంమెంబరులు, చర్చిల్ ఎమెరీల వొరవడినే అనుసరించారు. పార్లమెంటు ఉపఎన్నికలలో ప్రభుత్వ అభ్యర్థి పరాజయమందటానికి ఇది మొదలు కాదు. ఒకటి వెంట ఒకటిగా వాటిల్లుతున్న ఈ వోటములవల్ల ప్రస్తుత బ్రిటిషు మంత్రివర్గానికి బ్రిటిషు ప్రజాభిప్రాయ మెంత పరాఙ్ముఖమో స్పష్టతెల్లమైంది. 'కోయలిషన్ ప్రభుత్వంతో జీ, ప్రజాప్రాతినిధ్య స్వరూపాన్ని పూర్తిగా కోల్పోయిన పార్లమెంటు వోటి బ్రిటిషు ప్రజలు విసుగెత్తిపోయినారని ఈ ఎన్నికఫలితం విశదం చేసిందని కామన్ వెల్తు పార్టీ నాయకుడు సర్ రిచార్డ్ అక్లెండుగారన్న మాటలలో అతిశయోక్తిలేదు. కాని, ప్రత్యేకం భారత సమస్య విషయంలో బ్రిటిషు ప్రభుత్వ వైఖరిని గురించి బ్రిటిషు ప్రజాభిప్రాయ మెట్టిదో గ్రహించటానికి ఈ వుపయెన్నికఫలితంకంటె వేరేనిదర్శనం వెతకపనిలేదు. మంత్రబద్ధములైన సర్వములవలె చర్చిల్ శాసనానికి లోబడిన బ్రిటిషు మంత్రులూ, తదనుయాయులూ తప్పతక్కుంగల ప్రజాసామాన్యం యావత్తూ బ్రిటిషుప్రభుత్వం భారతవ్యవహారాల్లో అనలంబిస్తున్న విధానాన్ని హర్షించడంలేదని స్పష్టమైంది. 'భారతదేశంపట్ల బ్రిటిషు వోటరులు చాలా సానుభూతి కన్పరుస్తున్నారు.' అని గెలుపొందిన ఛార్లెసువైటుగారే ప్రకటించారు. భారత సమస్యాపరిష్కారం విషయమై తమ చర్యలు ప్రజామోదంబడయటం లేదని చర్చిల్ ప్రభృతులింతటవైనా కంప్లీ తెరిచి పరికిస్తారా? దేనినిగానీ మరవలేని జాతి, దేనినిగానీ గ్రహించలేని జాతి ఆంగ్లజాతి. అట్టి ఆంగ్లజాతికి అపరావతారం విన్‌స్టన్ చర్చిలు. ఈ ఉపఎన్నిక ఫలితం చర్చిలుకు గుణపాఠంగా ఉపకరించగలదా?

శ్రీ కస్తూరిబాయి స్థితి

మహాత్ముని ధర్మపత్ని శ్రీమతి కస్తూరిబాయిగారి స్థితి ఉపద్రవకరంగా వున్నదని నిన్న రాత్రి బొంబాయి ప్రభుత్వంవారు వెలువరచిన ప్రకటన యావద్భారతదేశాన్ని ఆందోళనలో ముంచివేసింది. శ్రీ కస్తూరిబాయిగారి అస్వస్థత కొంతకాలంగా దేశాన్ని కలవరపరుస్తూనే వుంది. ఆరోగ్యం చెడిన నాటినుంచీ ప్రభుత్వంవారు వీరిని చెఱవిడిపించవలెనని ప్రజలాశిస్తూ వచ్చారు. కాని శ్రీ కస్తూరిబాయిగారిని విడుదల చేయకుండుటకు ప్రభుత్వం వారు ప్రకటించిన కారణాలేవిన్నీ సమాధానకరమైనవికావు. ఇట్టి స్థితిలో శ్రీ కస్తూరిబాయిగారి ప్రాణానికి నిజంగా ముప్పు వాటిల్లినట్లయితే — పాపంశమించుగాక — పరితాపంతో కుంగిపోని భారత ప్రాణివుండదు.

శ్రీమతి కస్తూరిబాయి గాంధీ ఆరోగ్యం

కడు విషమముగా ఉంది

బొంబాయి ప్రభుత్వ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 20:—

శ్రీమతి కస్తూరిబాయి గాంధీగారి ఆరోగ్యం గూర్చి బొంబాయి ప్రభుత్వం యీ క్రింది ప్రకటన జారీ చేసెను:—

"మిసెస్ గాంధీ ఆరోగ్యస్థితి కొన్నాళ్లనుండి క్షీణించి ప్రస్తుతం కడు విషమముగా నున్నది." (అ. ప్రె)

కాంగ్రెసువారు పద్ధతి కొంచెంమార్చుకోవలెను

వైటానరబుల్ శాస్త్రిగారి గాఢాభిలాష

పూనా, ఫిబ్రవరి 20:—

నిన్నటిదినము కీ. శే. గోఖలేగారి వృతవార్షిక జ్ఞాపకార్థముగా జరిగిన ఒక సభావేశములో మాట్లాడుచు వైటానరబుల్ వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారు కాంగ్రెసువారి పద్ధతిలో కొంతమార్పు అత్యవసరమని యిట్లు ప్రసంగించిరి: "కాంగ్రెసువారి పద్ధతిలో కొంతమార్పు అత్యవసరముగా రావలసియున్నది. దానిని ఉపేక్షించుటకు ఎంత మాత్రమును వీలులేదు. నాయకపక్షమునుండి హుకుములను ఆశించకుండ, వారి నాయకత్వము కోసము కాదుకొనియుండకుండ కాంగ్రెసువారందరును ఎవరికివారు బికిబికిగా తమ అభిప్రాయాలను వెల్లడించగలరు. అప్పుడే మనవనాయకులకు పరిస్థితి వాంఛించుచున్నదో తెలియగలదు తదనుగుణముగా ఒక పద్ధతిని ఏర్పరచుకొనుటకును వారికి వీలుపడగలదు.

దేశభక్తుని సన్మాన సంఘం

బెజవాడలో గొప్ప యేర్పాటులు

వేమవరపు రామదాసుపంతులుగారి విజ్ఞప్తి

శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు యిట్లు వ్రాయుచున్నారు:—



దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారు మాతృదేశమునకు ముఖ్యంగా ఆంధ్రదేశమునకు చేసిన సేవ అందరికి బాగా తెలిసినది కనుక వివరంగా యీనట పేర్కొన పనిలేదు. ఆంధ్ర రాష్ట్రోద్యమమును స్థాపించిన దిగ్గజములలో వారొకరు. దేశమాతసేవలో మహా గొప్పత్యాగములు చేసి, అఖిలభారత ఖ్యాతిని గణించిరి. ఒకప్పుడు భారతదేశీయ మహాసభా (కాంగ్రెసు) కు అధ్యక్షులుగ నుండిరి. అభివృద్ధి కోరే ఆంధ్రప్రముఖులలో ముఖ్యులు. అడుగునపడి అవస్థపడుచున్నవారిని ఉద్ధరించే కార్యములను హృదయపూర్వకంగా ఆదరంతో స్వీకరించి శక్తివంచనలేక కొనసాగింతురు. ఇటీవలనే 75 వ ఏట వారు బొంబాయివంటి దూరదేశానికి పోయి, రాయలసీమ క్షామనివారణనిధి వసూలు చేసిరి. దీనినిబట్టి యింత వృద్ధాప్యమునందు గూడ వారికి ఆంధ్రదేశము ఆంధ్రోద్యమము అంటే ఎంత శ్రద్ధ అభిమానంగలదో తెలియగలదు. ఇండియాలో ప్రజాస్వాతంత్ర్యము సంపాదించుటకు జనసామాన్యాభివృద్ధికి ఉద్దేశింపబడిన సాంఘిక రాజకీయ ద్యమములన్నిటియందు వారు ప్రధానపాత్ర వహించుచుండిరి. ఇప్పటికిని వారి పూర్వ ఉత్సాహం ప్రజాహిత కార్యములందు శ్రద్ధ తగ్గలేదు. ఎక్కడికి పోయినా జనబాహుళ్యమునందు కలసి స్వాతంత్ర్య జ్యోతిని ప్రకాశింప జేయుచుందురు.

ఆంధ్రులు, వారి సేవాతత్పరతకు తమిన గౌరవము చేయు పెక్కుమంది ఉద్విద్వరులున్నారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతను చాలమందిప్రముఖులుగల సంఘమొకటి, ఆంధ్రులలో అన్నితెగలవారి ప్రాతినిధ్యము గలది స్థాపింపబడినది. ఈ సంఘం వారు శ్రీ దేశభక్తుని తైలవర్ణ చిత్రం నిలువుపాటునది ఆంధ్రదేశ కేంద్రస్థానమున స్థాపింప తీర్మానించిరి. హైదరాబాదులోని ఆంధ్రమిత్రులపుడే యిందుకై రూ 1000/- ఒసంగిరి. ఆపటము స్థాపించు సమయమున వారికొక సన్మాన గ్రంథ మొసంగ నూనింపబడెను.

చిత్రం చిత్రించే పని సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారులను శ్రీ చాళలి నాగేశ్వరరావుగారికి ఒప్పగించిరి. ఈపని త్వరగ జరిపించాలని కోరుచున్నాము. సన్మానసభికి విరివిగా చందాలిమ్మని ప్రజలను ముఖ్యంగా ఆంధ్రదేశీయులను సంఘం తరపున కోరుచున్నాను.

చేనేత మగ్గములకు వర్తించదు

ఫిబ్రవరి 18 వ తేదీ ఎక్స్‌ట్రయిల్ కమిషనర్ ఉత్తరువు

బొంబాయి, ఫిబ్రవరి 20: —

బట్టలమీద పేలలు ముద్రలు వేసేవిషయమైన ఎక్స్‌ట్రయిల్ కమిషనర్ ఉత్తరువు (ఫిబ్రవరి 18 వ తేదీన చేయబడినది) చేనేతమగ్గములకు వర్తించదని తెలియజేయబడినది. ఆ ఉత్తరువు నూలు తయారుచేయక బట్టలు తయారుచేసే చిన్నచిన్న వ్యాపారులకు సంబంధించినది.

1944 జనవరి 1 వ తేదీనాటికి 25 (విద్యుచ్ఛక్తిచే నడుపబడు) మగ్గములూ, అంతకు తక్కువ వుండే వ్యాపారులకు మాత్రమే ఆ ఉత్తరువులోని నియమాలు వర్తిస్తుంది. అయితే 1944 జనవరి 1 వ తేదీన 25 మగ్గములుండి, దరిమిలాన నాటిని పెంచుకున్న వ్యాపారులకు ఆ నియమాలు వర్తించవని తెలిస్తయిల్ కమిషనరు కార్యాలయం ద్వారా ఇందుమూలంగా తెలియజేయబడినది.

సర్ సప్రూ ప్రకటన

2-వ పేజీ తరువాయి

నిరంతరం అసంతృప్తి

నాయకులను విచారణలేకుండా నిర్బంధంలోనే వుంచివేస్తే, దేశంలో అసంతృప్తి నిరంతరంగా వుంటుంది; నిష్పక్షపాతముగ విచారణ జరిపించడానికి ప్రభుత్వానికి సాహసం చాలదని ప్రజలకు గల అనుమానములు గట్టిపడతవని సప్రూగారు ప్రకటించిరి. "ఇప్పటికే న్యాయంపట్టిపై భలే దెబ్బలుపడినవి. పరిపాలకవర్గం చేసే దోషనిర్గమాన్ని స్వతంత్రులను న్యాయమూర్తుల నిష్పక్షపాతంతో సమానంగా సాధారణంగా ప్రజలు పరిగణించరు" అని వారు స్పష్టీకరించిరి.

దేశంలో అధికంగా వ్యాప్తమై వుండే అసంతృప్తి సంగతి బ్రిటిషుప్రజలకు తెలుసునా? అని సప్రూగారు ఆశ్చర్యమును వెలిబుచ్చిరి. స్వతంత్రులను బ్రిటిషురాజకీయ వేత్తలు కొందరు, లేక పార్లమెంటు సభ్యుల ప్రతినిధులు కొందరు ఇక్కడకు వచ్చి, నిజపరిస్థితులను స్వయంగా పరిశీలించుట మేలని వారు సూచించిరి.

అలెగ్జాండ్రీ ప్రభు చరిత్రకర్త యిట్టి వైఖరి నవలంబించుట విచిత్రమని సప్రూగారు నుడివిరి. ఈజిప్టులో అలెగ్జాండ్రీ సాధించిన కృషిని అభినందించిన వేవెల్ ఈ తరహాలో మాట్లాడడం కొనసీయమని చెప్పిరి.

ఇక్కడి పరిస్థితులను తెలియజేయడానికి, 'ఘనులు దేశభక్తులు'నను వైస్రాయి కార్యవర్గంలోని భారతీయులు అంగీకరించిన వారిని తప్ప, మరెవ్వరినీ ఇంగ్లండుకు ప్రభుత్వం వెళ్లనీయదేమోనూడానని సప్రూగారు శంకించిరి.

ఏకమయ్యే మార్గం?

వివిధపక్షములను ఏకం గమ్మని వైస్రాయి చేసిన ఉద్బోధను గుఱించి సప్రూగారు ఇలా వ్యాఖ్యానించిరి. "ఏకం గమ్మంటారు, బాగానేవుంది, కాని దేశపరిస్థితిని అంతటినీ సమాలోచించుకొని, అందరు ఏకాభిప్రాయానికి రావడానికి అవకాశం కల్పించనిదే ఏకీభావం కుదిరేమార్గ మేది?"

ఇంతకూ ఒకవిషయం స్పష్టమైనది. 'ఘనులు, దేశభక్తులు'నను వైస్రాయి కార్యవర్గంలోని భారతీయులసంఖ్య అధికంకాబోదు. ఒకవేళ వైస్రాయి కార్యవర్గమంతా భారతీయమైనప్పటికీ దేశంలో పరిస్థితి మార్పుజెందదని సప్రూగారు విపులీకరించిరి.

"మంత్రిమండలిలో ఎంతమంది వున్నారు అన్నది కాదు ముఖ్యాంశం; వారు చలాయించగల అధికారం ఏమాత్రం అన్నది ముఖ్యం. ఇండియా గవర్నమెంటులో వైస్రాయి కార్యవర్గంలోని వారికిగల పెత్తనం, పలుకుబడి శూన్యం" అని వారు చెల్లడించిరి.

వైస్రాయి ప్రసంగం ప్రకారం రాష్ట్రములలో యథాప్రకారం గవర్నర్ల పరిపాలన యథేచ్ఛగా నిరంకుశంగా సాగిపోతుంది. వైస్రాయికి తప్ప మరెవరికీ వారు బాధ్యులుకారు. అంటేగాక హోంమెంబరు నిఘంటువుజూచి, 'ప్రతిష్టంభన' దేశంలో లేనేలేదని ప్రకటించెను. ప్రతిష్టంభన లేకుంటే ఈ డీస్టోపన్యాసము లన్నీ ఎందుకు? అని సప్రూగారు ప్రశ్నించిరి.

మస్లిం లీగ్ సంతసించదు

వైస్రాయి ప్రసంగంలోని భాగాలొక్క ఐక్యప్రస్తావన ముస్లింలీగును సంతసింపజేయలేదు. అట్లని హిందువులు సంతోషించడం తగనిపని. ప్రాంతీయంగా దేశవిభజన జరగకపోవచ్చును. కాని రాజకీయంగా, రాజ్యాంగ ప్రణాళికరీత్యా ఇంకెన్ని విభములుగానో దేశవిభజన జరగవచ్చునుగదా అని సప్రూగారు తెలియజేసిరి.

ఇటీవల ఇంగ్లండులో జరిగిన ఉపఎన్నికలలో అత్యధిక సంఖ్యాకమగు మెజార్టితో ప్రభుత్వ కన్సర్వేటివు పార్టీ అభ్యర్థి ప్రతిపక్ష లేబరు విషయం చర్చిల్ ఎమెరీలకు పాఠం నేర్పగలదు.

కాంగ్రెసు నాయకుల విడుదలకై వేవెల్ విధించిన షరతులను ప్రస్తావించి సప్రూగారీ విధంగా వ్యాఖ్యానించిరి: "జైళ్లలో వున్నవారు ముఖ్యులు, ఉన్నతమనస్కులు అయినప్పుడు వారందరు కలిసి సమాలోచించుకోడానికి అవకాశం ఎందుకు కల్పించకూడదు. 1942 ఆగస్టు తీర్మానం అందరు కలిసి చేసింది గనక దాని పునర్విచారణకు తిరిగి అందరు కలిసి సమాలోచించవలెను గదా! వాస్తవమైన సంగతి ఏమంటే, నాయకులు స్వతంత్రంగా పరిస్థితినంతా పునర్విచారణ చేయడానికి, ఇతరులతో సమాధాన పడడానికి ప్రభుత్వం అవకాశం కల్పించదలచుకోలేదు. ఏ విధంగానూ ముందడుగు వేయడానికి వారు సాహసింపలేకున్నారు. స్వకీయతంగా తప్పులు ఒప్పుకొని ఎదురంతట వారు నిర్బంధ విముక్తులు గావలసిందని కాంగ్రెసు నాయకులను కోరడం విజ్ఞులకు సమంజసం కాదు. రాజకీయవేత్తలు తగరు. అంతేగాక విశ్వాసకార్యములకు కాంగ్రెసు నాయకుల బాధ్యత తను స్వతంత్ర న్యాయస్థానం ఇంకను నిర్ణయించవలసి వున్నదనీ, తాను సర్వదా అహింసకే బద్ధుడననీ గాంధీజీ లిఖితపూర్వకంగా ప్రభువులకు తెలిపివుండెను."

రైల్వేఛార్జీల విషయమై చర్చ

అసెంబ్లీలో రాబోవు బుధవారం జరుగును

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:

ప్రభుత్వం ఉద్దేశించిన రైల్వే ఛార్జీ హెచ్చింపు విషయమై రాబోవు వారము లోని బుధవారంనాడు అసెంబ్లీ కార్యక్రమమున మొదటి విషయముగా చర్చ జరుగును. ఈ సందర్భమున ముస్లింలీగుసభ్యులు జాతీయవాదులు కాంగ్రెసు సభ్యులు ఆరు అడ్డు ప్రతిపాదనలకు నోటీసు యిచ్చియున్నారు. అట్టి హెచ్చింపు తగదని కొన్ని ప్రతిపాదనలు తెలుపుచున్నవి. డిమాండు మొత్తంలో రూ. 10 కోట్లు తగ్గించాలని రెండు ప్రతిపాదనలు కోరుచున్నవి. ఆ. ప్రె.

అందరిదీ ఒకేపాట

వైస్రాయి ప్రసంగంలో విశేషం ఏమీ లేదంటూ సప్రూగారు దాని విలువను ఈ విధంగా లెక్కకట్టిరి: వైస్రాయి ప్రసంగానికి కొలదిరోజులు పూర్వమే హోంమెంబరు ప్రసంగించి, ప్రభుత్వ ధోరణిని వెలువరించెను. ముందుగా చర్చిల్, ఎమెరీలను అడగకుండా హోంమెంబరు, వైస్రాయిలు ఈవిధంగా ప్రసంగించిరని సేనను కోను. హోంమెంబరు ఉపన్యాసం దౌర్జన్యయుతంగా వుండినది; భారత రాజకీయవేత్తలంటే తృణీకార భావం స్ఫురించేటట్లుండినది. వైస్రాయి ప్రసంగంలో అంత దౌర్జన్యం లేదు. కొంచెం మర్యాదగానే వేవెల్ మాట్లాడినాడు. ఇంతే ఉభయుల ఉపన్యాసములకు గల తారతమ్యం. రెంటి ఫలితం ఒకటే. ప్రభుత్వ నిశ్చయం ప్రకటించబడినది; యుద్ధానంతరంవరకు మనం ఓపికపట్టి వుండవలెనని హెచ్చరింపబడితిమి."

అప్పుడు, ఇప్పుడు

వైస్రాయి క్రిప్సు ప్రతిపాదనల పునరుద్ఘాటన విషయమును ప్రస్తావించి, దానిపై సప్రూగారిలా విమర్శించిరి:—

"ఆనాడు, యుద్ధం భారతదేశానికి అతి దాపులోకి వచ్చింది గనక, అందరినీ ఎదుర్కొనగల ప్రమాదాన్ని జూచి, నలుగురు ఏకమైకలిసి రాగల అవకాశం జూచి, క్రిప్సు ప్రతిపాదనలు చేయబడినవని వైస్రాయి తెలియజేసెను. ఆ ప్రతిపాదనలు హడావిడిలో చేసినవి గావనీ, నేటికీ అవే ఖాయమనీ ఆయన ప్రకటించెను. అయితే దేశంలో అందరు ఏకమై యుద్ధసేవలో సహకారం సల్పవలసిన అవసరం ఈనాడు లేదా? జపానుపై దూకడానికి ఇండియా ఆశ్రయంగా వుంటున్నది గనుక, నిజానికి నాటికంటె నేడు ఆ అవసరం అధికంగదా!"

శాసనసభలు జీవచ్ఛవములు

దేశంలో ప్రస్తుతం అమలుజరిగే నిరంకుశ పరిపాలనా విధానాన్ని గూర్చి సప్రూగారీవిధంగా ప్రకటించిరి. "క్రిప్సు ప్రతిపాదనల అనంతరం రెండేండ్లు గడిచిన వి. దేశంలో ఇప్పటిస్థితి ఏమిటి? రాష్ట్రములలో 93 వ సెక్షన్ స్వేచ్ఛగా చలామణి అవుతున్నది. శాసనసభలు జీవచ్ఛవములవలె వున్నవి. ప్రజాప్రతినిధులు సమ్మతిలేకనే లక్షలాది ప్రభుత్వ ధనం వ్యయమైపోతున్నది. పరిపాలకవర్గం అశేషంగా అధికారాలను కైవశం చేసికొన్నది. పరిపాలక వర్గపు చర్యలను పరీక్షించగల హైకోర్టులకు అధికారం లేకుండా పోయింది. అవి స్తంభింపజేయబడినవి. అక్రమంగా తమ ఆవరణంలోకి అడుగుపెట్టిన పరిపాలక వర్గమును రెండు పర్యాయములు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు నిరసించిరి. హెబియస్ కార్పస్ (నిర్బంధితుని విడుదలకోరే హక్కు) తాత్కాలికంగా మృగ్యమైపోయింది. ఇంగ్లండులోవలె డిటెన్యూల కేసులవిచారణకు న్యాయమూర్తుల సలహాసంఘ నియామకం ప్రతిపాదన వీగిపోయింది. ఈ విధంగా చేసిపెట్టి, పైగా దేశంలో సహకారం పెంపుకు ప్రభుత్వం సూచించే నూతన మార్గమునకు మనం కృతజ్ఞులమై వుండవలెనట!"

కాంగ్రెసువారులు క్రిప్సు ప్రతిపాదనలను త్రోసి రాజనడంలో పొరపడినే అనుకుందాం, అయితే ఇదేనా దేశంలో ఐక్యం పరస్పర సహకారం పెంపుచేసేమార్గం? అని సప్రూగారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. నిజానికి క్రిప్సు ప్రతిపాదనలను త్రోసి రాజని కాంగ్రెసు అన్నప్పుడు తన కంటే ఎక్కువగా చింతించినవారు మరెవ్వరూ లేరు. అందుకని దేశంలో ప్రజలందరికీ రాజకీయంగా, పౌరజీవనంలో సర్వహక్కులను లేకుండాచేసి, దేశాని కంతటికీ ప్రభుత్వం శిక్షవిధిస్తుందా? అని సప్రూగారు ప్రశ్నించిరి. దేశీయుల మొండితనమే అటుంకమనీ, లేకుంటే క్రిప్సు సూచనల నంగీకరించి దేశం బాగుపడవచ్చునని చేసే ప్రచారం అమెరికాలో, ఇతరత్రా బ్రిటిష్ పట్ల సానుకూలాభిప్రాయాన్ని కలిగించవచ్చునేమో గాని, దేశంలో అటువంటి ప్రచారంవల్ల ప్రజలలో కలిగే మనోవికారములనుగురించి ప్రభుత్వం యోచన చేసిందా? అని చెప్పి సప్రూగారు ప్రకటనను ముగింపుచేసిరి.

హరిజనాభ్యుదయానికి సహకార సంస్థలు

వ్య. కా. సహకారమహాసభలో ప్రసంగములు

ఆలమూరు, ఫిబ్రవరి 21:—

రామచంద్రపురం తాలూకా సహకార వ్యవసాయక కార్మికుల మహాసభ ఈ నెల 19 వ తేదీన శ్రీ యేలినాడపల్లిగారి అధ్యక్షతను మండపేటలో స్థానిక సినిమాహాలు నందు జరిగెను.

పొలము పనివారల సహకారసంఘముల ప్రతినిధులు పల్వురాసభకు హాజరైరి. సప్తవర్గ సహకార పతాకోత్సవముతో సభాకార్యక్రమము ప్రారంభమైనది. రామచంద్రపురం సెంట్రలు బ్యాంకు అధ్యక్షులను పిఠాపుర పేంకటరత్నంగారు పతాకారోహణోత్సవ మొనర్చుచు, కార్మికులందరు తమలో తమ విభేదముల మరచి తమ వర్గముయొక్క సర్వతోముఖాభివృద్ధికి సహకార భావముతో కృషిసల్పవలెనని కోరిరి.

శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు సభకు ప్రారంభోత్సవ మొనర్చుచు హరిజనులయందత్యధిక సంఖ్యాకులు వ్యవసాయ కార్మికులరియు, వీరి ఆర్థిక స్థితి నభివృద్ధి పరచుటకు సహకార పద్ధతులే గత్యంతరమనియు, సంఘీభావముతో కృషి సల్పి, తమ ఆర్థికస్థితిని అభివృద్ధి పరచుకొనుటకు ప్రయత్నింపవలెనే గాని కేవలము మతములు మార్చుకొనుటవలనగాని, రాజకీయ పక్షముల మార్చుకొనుటవలన గాని వారి స్థితి అభివృద్ధిగాదనియు నుడివిరి.

యేలినాడపల్లిగారు అధ్యక్షతవహించుచు, హరిజనులు, తమకు సహాయమొనర్చదలచిన ఇతర సాంఘికులనుండి అన్ని సహాయములను స్వీకరించుచు, తమలో తాము అన్యోన్యభావముతో, సహకార పద్ధతులననుసరించి తమ స్థితిని అభివృద్ధి పరచుకొనుటకు ప్రయత్నింపవలెనని కోరిరి.

హరిజనులు వివిధ సహకారసంఘములలో స్వేచ్ఛగ జేరుట కవసరమగు సౌకర్యములు నన్నిటిని కొనగలవలెనియు కేంద్ర సహకారసంస్థలలో ప్రాతినిధ్య మొసగవలెనియు సహకారాభిమానులను, సహకార శాఖవారిని కోరుచు తీర్మానములు గావింపబడెను.

బొంబాయి ఆంధ్ర ప్రముఖులకు సన్మానము

మదరాసు, ఫిబ్రవరి 21:—

చెన్నపురి ఆంధ్రమహాసభవారు 22 తేదీ సాయంత్రం 5 గం. 30 నిముషాలకు రాయలసీమ క్షామనివారణనిధికి బొంబాయి పట్టణములో భూరి విరాళముల వసూలుచేసిన ఆంధ్ర ప్రముఖులలో శ్రీచాళలి నాగేశ్వరరావుగారు భైరవర్సు హనుమంతరావుగార్లకు సన్మానమొసంగుటకు తీర్మానించిరి.

ముఖర్జీ ఉపన్యాసం

2 వ పేజీ తరువాయి

ఉద్దండ పురుషులు మనదేశప్రజలలో యుగయుగములలోను, తరతరములలోను పెక్కుమంది యుండినట్లు జేశచరిత్రలో కానవస్తున్నవి. కాని, ప్రజలు మట్టుకుపోలుబడిలోరాజకీయస్వాతంత్ర్యమునకు నోచుకోలేదు. నేడు దేశములో జాతీయ భద్రత యనెడి ఉత్తమాశయములతోనున్న రాజకీయ, తదితర పక్షములన్నియు ఈ సంమీభావ స్వాతంత్ర్య ప్రేమను, తన్నుతాను పరిపాలించుకొనుటకు ఇండియాకుగల హక్కులో విశ్వాసమును, స్వాతంత్ర్యమును సంపాదించనిదే బ్రతికి లాభములేదన్న దృఢనిశ్చయమును మూల మూలలకును వ్యాపింప జేయవలసియున్నది.

ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనమునకై అంత మొందించుటకు వావెల్ ప్రభువుకు నిర్మాణాత్మకమైన పథకమేదియు లేకపోయినది. కాని రాజకీయముగా, ఆర్థికముగా, వైజ్ఞ

సీళ్లు వేసిన గుడ్డ సంచులలో నాణ్యమైన కాఫీ గింజలు.

నాణ్యము, చెడ కెంచూ కలిపిన మంచి కాఫీ విత్తులకు, 3, 7, పౌనులపైబులలో సుప్రసిద్ధ సంస్థలలో పోలి కిలుచేయబడిన, స్టేన్సు సెలెక్టెడ్ నుండి నీలగిరి కాఫీని వాడండి.

స్టోకిస్టులకు మామూలు పద్దులలను పర భాగాచేయుటకు కలిగిన అనివార్యమైన నిబంధనలు, అంతరాయములు యింకను వున్నవి. త్వరలో అవకాశం కలుగడంగానే, మా ఒక లవ రకం కాఫీవిత్తుల 3, 7 పౌను సంచీలను దుకాణాలకు భారీగా పంపుతాము. అంతవరకు ఓపికతో వుండగలనేనని మా భాతాదారులను కోరుచున్నాము.



ప్రశస్తమైన సెలెక్టెడ్

స్టేన్సు కాఫీ

టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ్,
మానేజింగు ఏజంట్సు,

ది యునైటెడ్ కాఫీసప్లయి కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.

మద్రాసు ఏజెంట్లు: మెసర్సు విశ్వం బ్రదర్సు, 12 అండ్ 13, వైనాబజారు, మద్రాసు.

కాకినాడ ఏజంటు:—కరణం హనుమంతరావు, మర్చంటు, ఏజంటు, కాకినాడ.

బెజవాడ ఏజంటు:—ఎస్. నిహాల్ సుబ్బరాజు, మాన్యుఫాక్చరర్సు రిప్రజెంటేటివు, బెజవాడ.

మధుర ఏజంట్సు:—స్టేన్సు కాఫీ అండ్ జనరల్ ఏజన్సీ, 77, అక్షువ్ బజ్జాది పిరి, మధుర.

సేలం ఏజంట్లు:—మెసర్సు వెంకటేశ్వర అండ్ కో., సేలం కెనాల్ రైల్వే స్టేషనుప్రక్క, సేలం.

ట్రిచీ ఏజంట్లు:—అన్నుగం అండ్ కో., కాటోనేమన్ గార్డెన్ లైన్సు, కెస్పాసులం పోస్టు. తిరుచునాపల్లి.

కుంభకోణం ఏజంటు.—ఎం అలగప్పిళ్ల, మర్చెంటైల్ ఏజంటు, కైలేస్టెటన్ హనుమాన్ కోయిల్ రోడ్, కుంభకోణం.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు 1/12/- సంగర ఫలితం నెలలవారీ రు 2.

పండిత సేమాని సోమేశం శర్మ, కాకినాడ.

శాస్త్రీయప్రక్రియ నల్లచర్మాన్ని అందసరుస్తుంది

"ఫ్లోరోజోన్" సహాయంతో, అందరు చూచి మెచ్చుకొనే ముద్దులొలుకు ముఖారవిందాన్ని - పొందవచ్చును. ఇది మురికిని పోగొట్టటానికి శాస్త్రీయంగా తయారుచేయబడ్డది. అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఇందులో ఓజోన్, అమ్మోనియాక్సిన్ ద్రవ్యాలు కలిసినవి. ఇవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి అచట చర్మవర్ణములకు ఆధార భూతములైన రంధ్రములపై పనిచేయును. "ఫ్లోరోజోన్" చర్మమును పోషించి, మొటిమలు, మచ్చలు మొదలైన వాటిని పారద్రోలును. దాన్ని వాడటం చాల సులభం. ఏమీ పని చేయదు. ఒక సీసాతెచ్చి వాడుకుంటే, త్వరలోనే మీ శరీర మార్పుకు మీరే ఆశ్చర్యపోతారు. పూర్తిమోతాదు ఒక సీసా రు 4/-. "ఫ్లోరోజోన్" యిప్పుడు నవనీతంగా కూడ దొరుకుతుంది. బుడ్డి రు.5/4.

FLORY LTD.,
P. Box No. 875, Bombay.

కొన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:-
హోల్ ఇండియా ఏజన్సీలు:
117, ఆర్మీనియన్ వీధి,
మద్రాసు.

బెజవాడ వస్త్రవ్యాపార్ల సంఘము

అధ్యక్షుని ప్రకటన

బెజవాడ, ఫిబ్రవరి 18:—

బెజవాడ క్లాత్ మర్చంట్సు ఎసోసియేషన్ ప్రెసిడెంటు పచ్చిపులుసు వెంకటసుబ్బారావుగారు ఇట్లు వ్రాయుచున్నారు:-

శ్రీ గవర్నమెంటువారు టెక్స్టైయిలు కంట్రోలు ఆర్డరును ప్రకటించుటచే వర్తకులకు చాలా నష్టముపొందియుండి, డిసెంబరు నెలాఖరువరకు, నిల్వయున్న సరుకులను, టెక్స్టైయిల్ డిపార్టుమెంటువారు, పిలువేసియుండి యిప్పటికి సుమారు రెండు మాసములు అయినవనూ, సీళ్లు వూడతీసి ముద్రయయ్యక పోవడం కదుకోనియం. ఇంట్లుండు కేంద్రప్రభుత్వమువారు 5000 గజములు కొని, అంతకన్న తక్కువకాని వున్నట్లయిన సీలు నుగుపేయవద్దని, మద్రాసు ప్రభుత్వానికి, ఇతరరాష్ట్రప్రభుత్వములకు ఇండియాప్రభుత్వం ఉత్తర్వు చేసినదని మేము కొన్నిపత్రికలలో చదివినందుతో పింపి, ఆవిధముగానే విడుదలచేయవలసినదిగా మేము మద్రాసు రాష్ట్ర టెక్స్టైయిల్ కమిషనరుగారికి వ్రాయగా వారు యీరోజున మాకు మద్రాసుప్రభుత్వమువారు ఆట్లు విడుదలచేయుటకు నిశ్చయించుకొనలేదని తెలియపరచినారు. కేంద్రప్రభుత్వము నిశ్చయించినవనూ, రాష్ట్రప్రభుత్వం అనుమతించకపోవుట, దేవుడు వరమిచ్చిన మా పూజారి వరమివ్వడు అన్నట్లున్నది. ఇట్లు మనరాష్ట్రప్రభుత్వం అనుమతించకపోవుట చాలా దురదృష్టమైన విషయము. కాన ప్రతిగ్రామమునందుండు బట్టల వర్తకసోదరులు కడు శ్రద్ధచేసి వారివారి హక్కులను కాపాడుకొనవలయును.

మద్రాసు రాష్ట్రమునందు సేల్సుటాక్సు అనుపన్ను ప్రజలను వర్తకుల బాధించుచున్నది. ఈ పన్నువలన బట్టలవర్తకులకు కలుగుచున్న ఇబ్బందులను శ్రీ గవర్నమెంటువారు ఆలోచించకపోవుటవలన వర్తకులకు ప్రజలకూ తీరని నష్టములకలుగుచున్నది.

ఇదిగాక ఈఆర్డినెన్సు కలుగు శీలువేసిన వాటిని వెంటనే విడుదలచేయవలెను.

మన రాష్ట్రములో ప్రచారము కొరకు ఆల్ యిండియా క్లాత్ అండు యారన్ ఫెడరేషను ప్రసిడెంటుగారు యీ సెలవురున వచ్చుచున్నారు. కాన వర్తకులకు వున్న కష్టసుఖములు యావత్తు వారిని ప్రతి ముఖ్యపట్టణమునకు తీసుకొని వెళ్లి, చూపించి నివారణకొరకు ప్రయత్నము చేయవలెను.

చీరాల పట్టణమందు బట్టలవర్తకులు నాల్గు సంఘములుగా ఏర్పడుట బాగుగా లేదు. అందువలన ఐకమత్యము కుదురదు. సంఘమునకు బలముండదు. విషయములు తేలవు. అభిప్రాయములు కలహాలు వేరుగా యుండును. అందున దయచేసి అందరు ఒక సంఘముగా యేర్పడుట ముఖ్యము. ఇట్లు కలహాయిచ్చినందులకు చీరాల వర్తకులు కుమింపురు గాక.

డిసెంబరు అభిరువర్కు ఖర్చుకాక నిలవవున్న శీలువేసిన బాపతు రకములలో షుమారు ఆరు ఏడు సంవత్సరములనుండి ఖర్చుకాని సరుకు నిలవయుండుటచే స్టాంపింగు ఇనస్పెక్టరుగారికి ధరలు రాకపోవుటచే పెయ్యిరకములకు వొక రకముకూడా దొరకనందున శీలు వూడతీసి తిరిగి శీలువేయుట మాత్రమే జరుగుచున్నది. మా కృష్ణాజిల్లాకు వక స్టాంపింగు ఇనస్పెక్టరుగారిని వేయుటచే వారు పనులుచేయుటకు అవకాశము కొరుకుటలేదు. కాన శ్రీ టెక్స్టైల్ కమిషనరుగారు అయిదుగురు స్టాంపింగు ఇనస్పెక్టరులను నియమించి పూర్వం వుండి వున్న రకములకు ధరలు తేలవు కాన ప్రతి గ్రామమునకు వర్తకులలో అయిదుగురిని కమిటీగా ఏర్పరచి ధరలు నిర్ణయించుకొని ముద్రవేయుటకు పనులు ప్రారంభించిన, వెంటనే పనులు నెరవేరును. లేనిచో షుమారు రెండుసంవత్సరములకు అయిననూ పనులు పూర్తికావు. వర్తకులు అన్నిచోట ప్రతివారలకు బహు శ్రేష్ఠకగా యుంటూ యున్నది. యెందువలనఅనగా వర్తకులకు సంఘములు లేకపోవుటచే ఐకమత్యము లేదు. అందున చులకనగా చూడబడుచున్నారు. అందున ప్రతి గ్రామమునందును వర్తకులు సంఘములుగా ఏర్పడి వారికి కావలసిన సహాయములను శ్రీ గవర్నమెంటువారివలన పొందవచ్చును.

ప్రస్తుతమున్న రైలుచార్జీలు చాలా హెచ్చుగానుండి ప్రజలు ధరించుటకు వీలు లేకుండగా తిరిగి యిప్పుడు రైలుచార్జీలు హెచ్చింపమాచుట బాగుగాలేదు. రైళ్లలో సౌకర్యములేవు. పథ్రతలేదు. యిట్లు కష్టపడుటకుతోడు రైలుచార్జీలను హెచ్చించిన వర్తకులకు ప్రజలకు తీరనినష్టము సంభవించును. కాన ఈయభిప్రాయమును రైల్వే బోర్డువారు విరమించుట మంచిదని నా అభిప్రాయము.

—

అన్నామలై విశ్వవిద్యాలయ ఆంధ్ర సంఘం యూజహస్యమున జరపన చంద్రశేఖర్రావుగారి అధ్యక్షతక్రింద "అభ్యుదయ రచనా" సభ జరిగింది. ఆంధ్ర విద్యార్థి విజ్ఞానసమితి అధ్యక్షులు రమేశ చంద్రజోషి, బి. యల్. నరసింహులుగార్లు మాట్లాడిరి.

సమావేశాలు

ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘ కార్యవర్గ సభ

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గ సమావేశము 26 తేదీ మధ్యాహ్నం 12 గం. బెజవాడ కాశీశ్వరరావు మార్కెటులోని కృష్ణాజిల్లా రైతుసంఘ ఆఫీసులో జరుగును.

ఆంధ్ర చారిత్రిక సభ

ప్రథమ ఆంధ్ర చారిత్రిక మహాసభ గుంటూరులో మార్చి 11, 12 తేదీలందు గుంటూరులో శ్రీ. ఏ. నీలకంఠ శాస్త్రిగారి అధ్యక్షతన జరుగుతుందని కన్వీనర్ మాదిరెడ్డి రామారావుగారు వ్రాయుచున్నారు.

చిత్తూరు పొన్నెమ్మ గుడిపిడిలో శ్రీ వీరాంజనేయస్వామివారి ఆలయంలో త్యాగబ్రహ్మంగారి జయంత్యుత్సవములను శ్రీ. మూర్తిరావు భాగవతులవారు జరిపిరి.

మార్కాపురం తాలూకా పశుప్రదర్శనం

మార్కాపురం తాలూకా పశుప్రదర్శనం తోకపల్లె గ్రామంలో శ్రీ యన్. కృష్ణస్వామి డిప్యూటీ కలెక్టరుగారి యధ్యక్షతన జరిగినది. పశువులు అజమానులకు బహుమానములు పంచిపెట్టబడెను.

మార్కాపురం తాలూకా హరిజన సేవా సంఘమువారు 17 వ తేదీ శ్రీ గోనుసుంట్ల అల్లూరయ్య గుప్తగారి యధ్యక్షతను సమావేశమై జైలునందున్న కాంగ్రెసు నాయకులను ఏ షరతులు లేకుండ విడుదల చేయవలెననియు, యీ జిల్లా బియ్యం కోటాను త్గించుటవలన ఈ తాలూకాకు చాలా ప్రమాదస్థితి కల్గును గాన మామూలు కోటా యివ్వవలెననియు ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానించిరి.

తెనాలి నుండుల వ్యాపారస్థుల సంఘం

తెనాలి, ఫిబ్రవరి 18:—

తెనాలిలోని నుండుల వ్యాపారస్థులందరు శ్రీ కొల్లా కాశీవిశ్వనాథం గుప్తగారి అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వవారి డ్రగ్ కంట్రోలు ఆర్డరునకు లోబడి నుండుల విక్రయించుటకును, ఎప్పటికప్పుడు వ్యాపారస్థులకు గలుగు చిక్కుల విషయములో ప్రభుత్వంవారికి నివేదించుటకును నిశ్చయించి ప్రస్తుతం ఆర్. పి. సుబ్రహ్మణ్యం గారిని కన్వీనరుగా ఏర్పరచిరి.

'కవిసార్వభౌమ' బిరుదప్రదానము

రాజశేఖర శతావధానులుగార్కి శ్రీ వనపర్తి సంస్థాన విద్యార్థి సంఘంవారు 'కవిసార్వభౌమ' బిరుదము నొసంగిరి.

రాజమహేంద్రవరం తాలూకా మురుమండ గ్రామంలో 4 వ తేదీనుండి 10 వ తేదీవరకూ శ్రీరామసప్తాహము జరుపబడినది.

ధీమహోలులో కొండ వెంకట్రాజుగారికి నీ బాదర్వాసు, రాజారాజుగారికి కుమార్తెకును వివాహం జరిగింది. వీరిద్దరి కన్యాదానం చేయబడెను.

ధీమవరం పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గారి కుమార్తె కనకసుందరమ్మగారికిన్నీ, రిటైర్డు పోలీసు సబ్ ఇన్స్పెక్టరు చెన్నకేశవులు నారాయణరావు నాయుడుగారి కుమార్తె ధీమవరంలో వివాహం జరిగింది.

తూర్పుగోదావరిజిల్లా కోఆపరేటివ్ రిజిస్ట్రారు యస్. రామారావునాయుడుగారి కుమార్తె సామ్రాజ్యమణిగారికిన్నీ విజయనగరం వాస్తవ్యులు శ్రీ రాజేంద్రరావుగారికిన్నీ రాజమహేంద్రవరంలో వివాహం జరిగింది.

పొన్నాడ పాపయ్య రాజుగారి కుమార్తె వివాహం తునిలో వైభవంగా జరుపబడింది.

పొలకొల్లులో వానపల్లి శ్రీరామమూర్తికినీ మల్లేశ్వరస్వామినూ శ్రీరామాశ్రమమందు వివాహంజరిగింది.

నాటక ప్రదర్శనం

కాకినాడ సరస్వతీ భవనమునందు డి. వి. స్వామిగారి ప్రాథమిక పాఠశాల బాలబాలికలు "కృష్ణతులాభారం" నాటకమును రమ్యముగా ప్రదర్శించిరి.

వుమ్యూరు రాజావారి కళాశాల

యూనివర్సిటీనుంచి వైకళాశాలకు డిపెన్సిలీయేటునుగుంచి, వుయ్యూరు రాజావారునూ, కుమారరాజాగారునూ, సంబంధులన్నియు సమాలోచించి, ఉపాధ్యక్షులు లక్కరాజు సుబ్బారావుగారితో నాకు సమాధానమునకు వచ్చిరనియు, ఇకముందు కళాశాలకు ధనము పొరకడిన యెడల మేడూరు గ్రామమునుంచి వచ్చు ఆదాయమంతా పాలు 6 వేలు ఇచ్చుటకును అంగీకరించి ఆ విషయమును యూనివర్సిటీవారికి తెల్పిరని యూనివర్సిటీ వారు ఈ విషయమును పునరాలోచించి చివరలో బహు ప్రకటనచేయుదునని యధ్రోలు వారు వ్రాయుచున్నారు.

శ్రీనివాసమూర్తిగార్కి సన్మానం

ఇండియన్ మెడికల్ స్కూలు మాజీ ప్రిన్సిపాలు కెప్టెన్ బి. శ్రీనివాసమూర్తిగార్కి 14 వ తేదీన నుంటూరుజిల్లా బోర్డు భవనమున స్పెషల్ ఆఫీసర్ సి. రంగస్వామి మొదలియారుగారి అధ్యక్షతను జరిగిన సభలో నుంటూరు మెడికల్ ఉద్యోగస్థుల సంఘం వారు స్వాగత పత్రమును సమర్పించిరి.

పొగాకు ఎగుమతి

గుంటూరులో నున్న ఐ. యల్. టి. డి (విదేశ కంపెని) పొగాకు కంపెనివారు, ఇండియా ప్రభుత్వమునకు, ఈసారికూడ ఇండియా దేశమునుండి పొగాకు ఎగుమతి చేయ అవసరములేదనియు, ఇక్కడ వుండిన పొగాకు ఈ దేశములోనే ఉపయోగింపవచ్చునని వ్రాసినట్లు కలుగ్గు పొగాకు వర్తకులు చెప్పుకొనుచున్నారు.

తిరుమలకు రోడ్డు

తిరుపతి, ఫిబ్రవరి 19:

మదరాసు గతివర్నర్ గారుతిరుపతి నుండి తిరుమలకు వేసియుండు మోటారు రోడ్డును ఏప్రిల్ 10 వ తేదిన తెరుచుదురు.

తిరుపతి పురపాలకసంఘమువారు కొన్ని రోజుల క్రితం బెంగాల్ క్షామనివారణనిధికి రూ. 1000/ యిచ్చునట్లు తీర్మానించిరి. కాని ప్రభుత్వమువారు ఆ విషయము ఆజండాలో గుర్తింపబడలేదు కాన అది చట్టవిరోధమైనట్టి తీర్మానమని తెల్పిరి.

తిరుపతి పురపాలకసంఘ సమావేశము

17 వ తేది సాయింత్రం తిరుపతి పురపాలకసంఘ అత్యవసర సమావేశము ఉపాధ్యక్షులు శ్రీ కె. హెచ్. అబ్దుల్ మజీద్ గారి అధ్యక్షతక్రింద జరిగెను. తిరుపతి టవున్ ప్లానింగ్ స్కీమునకు వుంచబడిన ద్రవ్యమును (రూ 10,000) నేషనల్ హోస్టు ఆఫీసు సర్టిఫికేటు కొనుటకు, డ్రైనేజి, వాటర్ వర్క్సు స్కీము, మూలధనమునకు, 40,000 రూపాయిలకు, యుద్ధ బాండ్లు కొనుటకు తీర్మానించవలసినది. ఇంతవరకు తిరుపతి పురపాలకసంఘమువారు 1 లక్ష రూపాయలకు పైన యిచ్చియున్నారు.

19 వ తేదీ తిరుపతి పురపాలకసంఘ సమావేశము జరుపుటకు నిశ్చయింపబడియున్నను సభ్యులెవరును సభకురాలేదు.

తిరుపతి దేవస్థాన కమిటి

19 వ తేదిన తిరుపతి దేవస్థానకమిటి సమావేశము, అధ్యక్షులు రావుబహదూరు శ్రీ వి. రఘునాథ రెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగెను.

తిరుపతి పురపాలక సంఘమునకున్న దేవస్థానమునకున్ను ఏనులయందుండు విద్యుచ్ఛక్తి దీపములకు బల్బులు సప్లయిచేయు విషయమునుగూర్చి చర్చించిరి. అవి సప్లయి చేయుటకు ఒప్పుకొనిరి.

తిరుమలకు వేసియుండు రోడ్డులోపోవు కార్లు, తదితర బండ్లకు పన్నువిధించుటకు తీర్మానించవలసినది.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవమును జరుపుటకు నిశ్చయించిరి. ఈ ఉత్సవమును జరుపకూడదని కొన్నిదినములకు ముందు జిల్లాకలెక్టరువారు వుత్తర్వు వేసిరి.

రెడ్ క్రాసు సొసైటి

బందరు, ఫిబ్రవరి 18:

మద్రాసు రెడ్ క్రాసు సెంటు ఆంబులెన్సు సంఘముల లెయిజన్ ఆఫీసరు మిసెస్ సరియన్ గారు 17 తేదీ బందరు బృందావన హాలులో ఉపన్యసించిరి. జిల్లా జడ్జిగారి సతీమణి మిసెస్ రామచంద్రన్ గారు అధ్యక్షతవహించిరి. మిసెస్ కురియన్ గారు సెంటు ఆంబులెన్సు రెడ్ క్రాస్ సంఘాలు రెండును విచేశములలో యున్న హిందూ దేశపు సైనికులకు చేయుచున్న సేవనుగురించియు, ఈదేశములో యుద్ధసమయములో చేయు కృషినిగురించి ఉపన్యసించిరి.

సైక్లిస్టికు కంపెనీ పనివారల అరెస్టు

బందరు ఆంధ్రఫైనాన్సికు కంపెనీ పనివారలను పనిలోనికి చేర్చకుండ ఆటంకపరచి నిర్బంధించుచున్నారని బందరుతాలూకా పోలీసువారు గడచిన రాత్రి గూడూరుగ్రామములో కొప్పుల నరసింహారావు, బలూరు అయ్యన్న, యర్రబోతు కృష్ణమూర్తి, కోనేరు పూర్ణచంద్రరావు అనువారలను అరెస్టుచేసిరి.

ఎరువులు సప్లయి

వినుకొండ వర్తకులు, గుంటూరు తాలూకా పువ్వులపాడు, తక్కెలపాడు, గ్రామరైతులకు ఆముదపుపిండి బస్తా 1 కి 12 రూపాయల చొప్పున 300 బస్తాలకు ఆర్డరు యిచ్చినారు. అంతట రైతులు గుంటూరుజిల్లా కోఆపరేటివు మార్కెటింగు ఫెడరేషన్ అధ్యక్షులుగార్కి యీ విషయము తెలియజేసినారు. అధ్యక్షులుగారు రైతులకు వర్తకులు కంట్రోలుచేటుకన్న బస్తా 1 కి 3 రూపాయలు అధికముగా తీసుకొనుచున్నారు. కనుక యిది చాల అన్యాయమని చెప్పి, యీ విషయము వినుకొండ తాలూకా తహసీలుదారు గార్కి తెలియజేసి, అధికముగా రైతులదొడ్డనుండి తీసుకొన్న పైకమును, వర్తకులద్వారా రైతులకు యిప్పించినారు. కాన రైతులు యిట్టి అక్రమములకు లోనుకాక, తమకు కావలసిన యెరువులను ఫెడరేషన్ ద్వారా తెప్పించుకొన వలయునని ప్రార్థన.

వెనిగళ్ల సత్యనారాయణ,

8-వ అఖిలభారత రైతు మహాసభ

ప్రయాణికులకు హెచ్చరిక

గ్రామాలలో మహాసభనుగూర్చి ప్రచారం చేస్తున్నప్పుడు అనేక వేలమంది ప్రజలు మహాసభకు వస్తామని వుత్సాహం వెల్లబుచ్చుతున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో మారుమూలలనుండి కూడా గ్రామాలు, గ్రామాలు కదలివచ్చుటకు వుత్సాహపడుచున్నారు. అయితే ఎవరిమట్టుకు వారు, రైళ్లమీదనో, కార్లమీదనో, ఎట్లాగోఅట్లా తంటాలుపడి చేరుకుందామనుకుంటున్నారు. కాని ఇది చాలా పొరపాటు అభిప్రాయం. ఇన్నివేల మందికి కార్లు, రైళ్లు దొరకటం అసంభవం.

అంతమంది ఒకేసారి బయలుదేరటంవల్ల కార్లు, రైళ్ళు పట్టవు. ఎవరికి వారే ముందుగా బయలుదేరుదా మనుకున్నా అంతే. పైగా ముందుగా జెవవావచ్చి కూర్చుంటే వసతులు లేక ఇబ్బందిపడాలి. మహాసభ రెండురోజులకే వసతు లేర్పాటు చేయబడతాయి.

కార్లు క్రోవలో చెడిపోతే అసలుకే మోసం వస్తుంది. కాబట్టి, కార్లను నమ్మవద్దు. రైళ్లలోకూడా టిక్కెట్లు దొరకకపోవచ్చు. కాబట్టి ప్రతివారు కాలినడకనో సుడిసీబళ్లమీదనో, పడవలమీదనో వచ్చేందుకు ప్రయత్నించాలి. యెంత దూరమైనా బట్లుకట్టుకొని తిరునాళ్ళకు వెళ్లినట్లుగానే, మహాసభకు కూడా బండ్లు కట్టుకుని రావాలని ప్రార్థన. చుట్టం కట్టిన బండికి ఎర్ర జెండా కట్టండి.

పడవలమీద ప్రయాణం చేయదలచుకొన్నవారు, రాను, పోను ముందుగానే మాట్లాడుకొని వుంచాలి.

18 వ తేదీ ఆర్థరాత్రిల్లా మహాసభ స్థలానికి చేరుకోవాలి. అంతకుముందుగా రావద్దు. భోజనాలకై పాత్రసామగ్రినీ పదార్థాలను తెచ్చుకోండి. ఆహ్వాన సంఘం ఏర్పాటుచేసే భోజనశాలలలో కొంత మందికి మాత్రమే భోజనం ఏర్పాటు చేయబడుతోంది.

చలసాని వాసుదేవరావు,
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

నర్సాపురం

19-2-44 హిందూ స్త్రీ పునర్వివాహ సహాయక సంఘ యూజహస్యమున, వితంతు శరణాలయంలో 18 వ తేదీ కాకినాడ కార్యకర్తలు శ్రీ భూమానందస్వామిగారి అధ్యక్షతను, గుంటూరు వాస్తవ్యులు శ్రీ మాచర్ల వెంకటరత్నంగారి పుత్రిక చి॥ సౌ॥ సుబ్బమ్మకును, కాకి కాపురస్తులు రామానుజ గోపాలంగారి తృతీయపుత్రుడు చి॥ వెంకన్నకును వివాహం జరిగెను.

హిందూ స్త్రీ పునర్వివాహ సహాయక సంఘం ఎన్నికలు 15-వ తేదీ జరిగినవి. శ్రీ కుమ్మలపల్లి వీరభద్రరావుగారు అధ్యక్షులుగా, ఎ. యస్. శెట్టిగారు గౌరవకార్యదర్శిగా ఎన్నకోబడినారు. కృతజ్ఞతాపరిపాలకుడుగా అయ్యదేవర బాలాత్రిపురసుందరమ్మగారు ఎన్నకోబడినారు. అన్నపూర్ణాబాయి ఖాతాలు విచ్చాలయము నిర్వహించి. పద్మావతిగారు ప్రిన్సిపాలుగా నియమింపబడిరి.

కృష్ణా కలెక్టరుగారు

రావు సాహెబు యం. ఆర్. బంగారుగారు 18 తే కృష్ణాజిల్లా కలెక్టరు పదవి బాధ్యత తీసుకొనిరి.

శ్రీ ఆదిత్యహృదయస్తోత్రమండలి

మైసూరుపురి పమ్మన వార్షికోత్సవము మండలి కార్యస్థానమున పురంధరిలో చిదంబర విలాసమునందు బ్రహ్మశ్రీ మ. వెన్నకేశవరావు పంతులుగారి ఆధిపత్యము క్రింద జయప్రదముగా జరుపబడినది.

మహామేప్స్ పిల్సు

అసలైన దాంపత్యసౌఖ్యమునకు

హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిల్లలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పడిమాత్రలుగల ఒక పెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయమున నూనె ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామేప్స్ పిల్సు" అనగా - డాక్టరు మహామేప్స్ పైట్ పిల్సు - ఈవానే తీసికొనుట ప్రారంభించిన, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ఫర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, వైనాబజారురోడ్డు, మద్రాసు.



సబ్బులో ఉక్కు

గుడ్డలు బండమీద వేసి ఎంత తక్కువగా బాదుతే అంత ఆరోగ్యంగా నిలుస్తుంది. ఉక్కు యంత్రంపై తయారుచేసిన సబ్బు బట్టను వుతికే పద్ధతిలో కొంత పరివర్తనం కలిగించింది

మనకు సబ్బును తయారుచేయడంలో ఉక్కుదే మన గృహంలో అగ్రస్థానం.

TATA and KOB

తాతా అండ్ స్కాబ్,

తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ అండ్ ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది

No. T. N 3288

కూపం గ్యారంటీ చిల్లి చికిత్స

బుగ్గ సవాయి

రెడ్డి అండ్ కో.,
గోపాలపురం, తూ॥ గోదావరి.

శతమరాణికాదివేద్యాయుర్వేదవైద్యశాల
తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి)

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరావు వైద్యశాల,
తాడేపల్లి, తూర్పుగోదావరి

Kirloskar సెంట్రిఫ్యూగల్ పంపులు

శ్రేష్ఠమైన సామానులతో ఆధునికమగు యింజనీరింగ్, డిజైను ప్రకారము తయారు చేయబడినది.

- సైడ్ సక్షన్ పంపులు
- హారిజంటల్ స్ప్లిట్ కేసు (సింగిల్ మరియు టు స్టేజిపంపులు)
- మలినము అడ్డపడనిపంపులు



కెపాసిటి 10 జి. పి. ఎం. నుండి 2000 జి. పి. ఎం వరకు

కీర్ సోల్యూషన్కు, నేతమిల్లులలో యితరపనులకు కావలసిన అన్ని ప్రత్యేకముగు క్యాస్టు ఐరన్ పంపులను తయారుచేయుదుము.

KIRLOSKAR BROTHERS, LTD., KIRLOSKARVADI.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్., కిర్లోస్కర్ వాడి.

శాస్త్రీయమైన ఔషధములు.

శాస్త్రీయముగ తయారుకాబడిన ఔషధములు ఎట్టివ్యాధినైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మీనుల శ్రద్ధతో తయారుచేయుచు ఆంగ్రుల అవధానమును బడయుచున్న సంస్థ

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము, చింతలూరు.

ఆలమూరుపోస్టు, తూర్పు గోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 30 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము.

నూనె ఫిల్టరు! నూనె ఫిల్టరు!! నూనె ఫిల్టరు!!!

ఏమూల అయినా 12 గంటలలో 250 డబ్బాలు సుభ్రంచేయ నచ్చును. దానికి కావలసిన పంపు, కాస్కు, ఫిల్టరుగుడ్డ మొదలైన సామానులన్ని సప్లయిచేయబడును. పనిచేయుచుటానికి 2 హెచ్. పి. చాలును. వివరాలకు వ్రాసి తెలిసికొనుడు.

GURU NANAK KOHLU FACTORY,

QUEENS ROAD, AMRITSAR. 1 a (2-91)

మద్రాసు అండ్ సదరన్ మహారాట రైల్వే కంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లండులో స్థాపింపబడినది.)

1944 మార్చి 17-వ తేదీనుండి 1945 మార్చి 31 వరకు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేమీద నున్న జేమ్ క్రిడ్డి రనింగుషెడ్ వద్ద బొగ్గుసరఫరాచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

సంవత్సరమునకు నిర్వహింపవలసిన బొగ్గు మొత్తం సుమారు 174,000 టన్నులు

చీఫ్ మెడికల్ ఆఫీసరు.

జేమ్ క్రిడ్డి రాయపురం స్టేషను } కంట్రాక్టు

డిస్ట్రిక్టు ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు (సదర్) ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే. రాయపురము

టెండరుఫారములు పెట్టు 1-కి రు 8/-లు వంతున పైన తెలిపిన ఆఫీసరుగారి వద్ద దొరకును. ఈ సొమ్ము వాపసుచేయబడదు. టెండర్లు 1944 మార్చి 4-వ తేదీ మధ్యాహ్నము 12 గం॥లకు మించకుండా పంపవలెను.

మద్రాసు, 17-2-1944. } ఇ. ఎల్. రాబర్ట్సు, ఆక్టింగు చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

వెస్ట్రన్ ఇండియా

లైఫ్ యిన్‌స్యూరెన్సు కంపెనీ, లి॥ సతారా.

వ్యాపారాభివృద్ధి

లోగడ రికార్డు లన్నిటిని మించినది.

		1942	1943
వ్యాపారము	చేసిన వ్యాపారం	రు. 95,71,441	1,33,97,427
	పూర్తిచేసినది	,, 76,18,729	1,14,55,458
	గత సాలులో రన్న పూర్తిచేసిన పాలసీ వ్యాపారము		50%

పాలిసీహోల్డర్లు, ప్రచారకుల సభ్యులు, ఆఫీసు సిబ్బంది యావన్మందికి వారి తోడ్పాటుకు సహకారమునకు యీ అవకాశమును పురస్కరించుకొని కంపెనీ డైరెక్టరులు, నిర్వాహకులు కృతజ్ఞతను తెలియజేయుచున్నారు.

Western India

డాక్టర్ జే. సి. ఘోష్ ఎం.ఏ., ఎఫ్.సి.ఎస్. (లండన్), ఎం.సి.ఎస్., (అమెరికా)

ఆయుర్వేదశాస్త్రి, లోగడ భగల్పూరు కాలేజిలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

ప్రకటన

గుంటూరుజిల్లా, రేపల్లెలోని మెసర్సు శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు వారిని,

స్వదేశ సంస్థానములతో సహా మద్రాసురాష్ట్రమున కంతటికి, 15-1-1944 నుండి మా సోల్ ఏజంట్లుగా నియమించితిమని తెలియజేయుటకు సంతసించుచున్నాము. మా అభిమానులు, ఏజంట్లు కాకాదారులు యావన్మంది సదరు సోల్ ఏజంట్లకు అన్నివిధముల తోడ్పడగలందులకు కోరుచున్నాము.

ప్రస్తుత పరిస్థితులవలన, దినవు తెలిపిన ఔషధముల జేలలు యిందులో తెలిపినవిధముగా పోచ్చింపవలసి వచ్చిన దనికూడ విన్నవించుకొనుచున్నాము.

మృతసంజీవ 11 బౌ॥ రు. 3 0 0
నారిబాది సరస 8 బౌ॥ రు. 1 8 0, ,, 16 బౌ॥ రు. 2 13 0, ,, 24 బౌ॥ రు. 4 2 0

మృతసంజీవ 22 బౌ॥ రు. 5 8 0
చ్యవనప్రాశ ,, 1 శేరు రు. 6 0 0, ,, ½ శేరు రు. 3 0 0, ,, ¼ శేరు రు. 1 8 0

ఇతర ఆసవములు, అరిష్టములకు 8 బౌ॥లు రు 1-2-0, 16 బౌ॥లు రు 2 0-0, 24 బౌ॥లు రు 2-14 లు వంతున జేలలు నిర్ణయింపబడినవి. 6, 12 సం॥లని కర్పూరాదిప్త, దశమూలారిష్టకస్తూరి, మహాద్రాక్షారిష్టములకుమాత్రం ఈధరలు వర్తించవు.

నాథనపేషధాలయ-ఢాకా.

ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభ

బెజవాడలో మార్చి 14, 15 తేదీలలో జరుగును

బెజవాడ: ఫిబ్రవరి 17 వ తేదీన చోడవరములో కృష్ణాజిల్లా రైతు కార్యకర్తలు సమావేశమయి బెజవాడలో మార్చి 14, 15 తేదీలలో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభకు యీ దినవారు ఆహ్వానసంఘ కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా యెన్నుకోబడిరి.

శ్రీ కొల్లిపర సూరయ్యగారు (ఆహ్వాన సంఘాధ్యక్షులు; కామినేని వెంకటప్పయ్యగారు ప్రధాన కార్యదర్శి, ఈడ్పుగంటి శివమూర్తి, పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డి, కొనగనేనిజనార్దనరావుగార్లు సహాయ కార్యదర్శులు; పిడికిటి రామకోటయ్యగారు కోశాధికారి; నూకల వీరరాఘవయ్య; మాగంటి అంకినీడు; బొన్నవిత్తుల కుటుంబసుబ్బారావు; గొట్టిపాటి వెంకటసుబ్బయ్య, చేబాల బుచ్చిరామశ్రేష్ఠి; కోవెలమూడి వెంకటసుబ్బయ్య; కొశినాథుని పూర్ణ మల్లికార్జునుడు దుక్కిపాటి నాగేశ్వరరావు; వెల్లంకి పూర్ణచంద్రయ్య; వేజెండ్ల వెంకటసుబ్బయ్య; బుబుసు విశ్వేశ్వరరావు; వల్లభనేని వీరభద్రరావుగార్లు కార్యనిర్వాహకవర్గ సభ్యులు.

కృష్ణాజిల్లాలోగల రైతు సోదరులందరూ విరివిగా విరాళములు యిచ్చి బెజవాడలో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభ జయప్రదముగా జరుపగలందులకు జిల్లారైతు సోదరులందరిని కోరడమైనది.

పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డి ప్రధాన కార్యదర్శి కృష్ణాజిల్లా రైతుసంఘము.

ఆంధ్రరాష్ట్ర రైతు సోదరులకు విజ్ఞప్తి

అఖిలభారత కిసాన్‌సభ జాతీయ వ్యతిరేకపంథా ననుసరించుటచే రైతులలోకానికి తీరని అపకారం జరిగినది. అందువలన మన ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము (రిజిస్టర్డు)వారు రైతుల గౌరవ ప్రతిష్ఠలను కాపాడుటకై తగిన కారణము చూపుచూ, భారత కిసాన్ సభనుండి విడిపోవుటయు, అప్పటి పరిస్థితులనుబట్టి 1942 సం॥ నవంబరు నెలలో రాష్ట్ర జిల్లాసంఘములను తాత్కాలికముగ కాన్‌స్టిట్యూషను సస్పెండ్ చేస్తూ ఆయా సంఘముల కార్యక్రమము నిర్వహించుటకు ఏజంట్లను ఏర్పాటు చేసిరి.

తరువాత యీ నెల 5 వ తేదీని ప్రస్తుత పరిస్థితులను బట్టి రైతుసంఘ పునరుద్ధరణ జరిగినది.

ది 14 తేదీని బెజవాడలో సమావేశమై మార్చి నెల 14, 15 తేదీలలో ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభను బెజవాడలో జరుపుటకు నిర్ణయించినారు. ఆంధ్ర రైతు సోదరులందరు విరివిగా విరాళములు యిచ్చి మహాసభను జయప్రదముగ జరుప తోడ్పడ కోరుచున్నాను.

గొట్రెపాటి వెంకటసుబ్బయ్య, అధ్యక్షులు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

చేనేత పారిశ్రామికులు

సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

చెన్నరాష్ట్ర చేనేతపారిశ్రామికులసంఘ సాధారణ కార్యదర్శిగారైన శ్రీ ప్రగడ కోటయ్యగారి లేఖ వ్రాస్తున్నారు:—

విదేశీ, స్వదేశీమిల్లు పరిశ్రమల పోటీకారణముగ పతనమైపోతున్న చేనేతపరిశ్రమ యీనాటికి ఒకకోటి చేనేత పారిశ్రామికులకు జీవనం కల్పిస్తూవుంది. భారతదేశములో అన్నిరాష్ట్రాలకంటె యీ రాష్ట్రములో హెచ్చుమగ్గాలుండి సుమారు 15 లక్షల పారిశ్రామికులకు కులవృత్తిగా వుంది యీ పరిశ్రమ. కాని యీ పరిశ్రమపై ఆధారపడియున్న వారి ఆర్థికస్థితి చాల హైన్యంగా వుంది. ఇట్టి బీద చేనేతపారిశ్రామికుల స్థితిని చక్కపరచుటకై 1938 వ సంవత్సరములో చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘం స్థాపింపబడినది. కాని తగిన ఆర్థికవసతిలేని కారణంగా సంఘం తగిన సేవచేయలేకుండా పోతున్నది. ఈ సంఘానికి తగిన ఆర్థికవసతిని చేకూర్చే నిమిత్తం కృష్ణా, గుంటూరుజిల్లాలకు శ్రీ ప్రగడ బాలనాగుగారి ఆధిపత్యమున ఒక ఉపసంఘం యేర్పాటుకాబడియున్నది. శ్రీప్రగడ బాలనాగు ఉపసంఘసభ్యులును 24-2-44 నుండి 5-3-44 వరకు గుంటూరు కృష్ణా జిల్లాలలోని అన్ని ముఖ్యమైన చేనేతకేంద్రములలో పర్యటనము జరుపుటకొక కార్యక్రమమును యేర్పాటు చేసియున్నారు. చేనేత పారిశ్రామికాభిమానులు దయతో విరాళముల నొసంగి చేనేతపారిశ్రామికోద్యమమునకు చేయూత నిచ్చి, పారిశ్రామికుల ఆర్థికాభివృద్ధికై సాయపడుదురని విశ్వసించుచున్నాను.

8 వ అ. భా. కిసాన్ మహాసభ

పాట్నా, ఫిబ్రవరి 20:—

బెజవాడలో మార్చి 14, 15 వ తేదీలలో జరుగ నున్న 8 వ అఖిలభారత కిసాన్‌సభకు అధ్యక్షులుగ స్వామి సహజానంద సరస్వతిగారు ఏకగ్రీవముగ ఎన్నుకొనబడిరి.

ఐకమత్యముతో పోరాటము సాగింపుడు

ద. ఆఫ్రికా భారతీయులకు సర్ పురుషోత్తమదాసు సందేశము

బొంబాయి, ఫిబ్రవరి 18:—

ఫిబ్రవరి 19, 20 తేదీలలో దర్బను నందు జరుగనున్న నేటాలు ఇండియన్ కాంగ్రెసు రాష్ట్రీయసభకు సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారు క్రింద సందేశమంపిరి:—

ద. ఆఫ్రికాపరివర్తనములు భారతీయులకు ఆందోళన కలిగించినవి. స్థితిగతు లెంతో క్లిష్టముగా నున్నను కొన్ని వేళల ఆశాజ్యోతి కనిపించుచుండెను. తమహక్కులను ప్రతిఘటించు ప్రతిపక్షార్థులను భారతీయులందరు ఏకమై ప్రతిఘటించుచుండుట ఆశ, ప్రోత్సాహజనకముగానున్నది. భారతప్రభుత్వము, భారతప్రజలు చేయు కొద్ది సహాయముతో ద. ఆఫ్రికాభారతీయులు బహుమత్యముతో ప్రయత్నములు సాగించినయెడల త్వరలో స్వాతంత్ర్యభానూదయమగునని నమ్ముచున్నాను. ద. ఆఫ్రికాభారతీయులది ధర్మపక్షమనుటచే హోంఫీరు, స్మట్సు మున్నగు ద. ఆఫ్రికా నాయకుల సానుభూతిని అభిమానమును పొందగలిగిరి. అ. ప్రె.

బర్మా భారతీయులసభ

సిమ్లా, ఫిబ్రవరి 18:—

సర్వవారము నాడు పరిసమాప్తమైన బర్మాభారతీయుల మహాసభ ప్రతినిధులు ఒకటి రెండు రోజులలో ఖండాంతరశాఖ సభ్యులను డా॥ ఖరేగారిని కలసికొని ఇండియా బర్మాప్రభుత్వముల మధ్య జరిగిన చర్చలను, కొనింపబడిన ముఖ్యనిర్ణయములను తెలిపెదరని తెలియుచున్నది. సరువారము నాడు తాము బర్మా గవర్నరువద్దకువెళ్లి మెమోరాండం సమర్పించినప్పుడు జరిగిన విషయమునుగూడ వారు డా॥ ఖరేగారికి తెలిపెదరు.

ప్రతినిధులలో కొందరు నేడు వెళ్లిపోయిరి. తక్కినవారు రేపు వెళ్ళెదరు.

సభ కార్యక్రమము

బర్మా భారతీయుల మహాసభ వ్యవసాయము, అప్పులు, న్యాయశాఖ, పోలీసు ఇరిగేషను పబ్లిక్ వర్కున్, రవాణా రాకపోకలు మున్నగు అనేక విషయములను గూర్చి చర్చించిరని తెలియుచున్నది. పునర్నిర్మాణ సూచనలను బర్మా పునర్నిర్మాణ శాఖయందలి ప్రముఖులు సభికులకు వివరించి చెప్పిరి. ప్రతినిధులు ఉపయోగకరములను విమర్శలు, సూచనలు గావించిరి.

పునర్నిర్మాణ కార్యక్రమము సందర్భమున, కొన్నిఆదాయము కలవారందరికి (భారతదేశమునకు పంపబడినవారితోసహా అందరికి) సహాయము చేయువిషయము శ్రద్ధగా విచారింపబడెను. బర్మాను మరల ఆక్రమింపగానే, సాధ్యమైనంతత్వరలో సివిల్ ప్రజలకు అన్నవస్త్రములు మందులుసరఫరా చేయుటవసరమని అంగీకరింపబడెను. బర్మాయందలిఆస్తిని అసలు భామాందులకు యిచ్చుటకుగానున్యాయశాస్త్రసంబంధమగు ప్రత్యేక యేర్పాట్లు చేయువిషయముగూడ చర్చింపబడెను. (అ. ప్రె)

భారతీయుల యెడల విచక్షణ చూపరాదు

సిమ్లా, ఫిబ్రవరి 19:—

బర్మా భారతీయుల సభ రాయబార వర్గమువారు గురువారము నాడు బర్మా గవర్నరుకు సమర్పించిన మెమోరాండములో ఈ క్రింది విషయములు కలవని తెలియుచున్నది.

బర్మాకు వెళ్లగోరు భారతీయులపై యెట్టి నియమ నిషేధములూ విధింపరాదు. ఇందు విషయమున బ్రిటిష్‌వారికిని, భారతీయులకును యెట్టి భేదము చూపరాదు. వాణిజ్యము, ఉద్యోగములు మున్నగు వానిలో భారతీయుల యెడల విచక్షణ చూపరాదు. ఇతర బ్రిటిషుపౌరులతో భారతీయులను సమానముగా చూడవలెను.

మెమోరాండమునుపై బర్మా గవర్నరుతో జరిగిన రెండు గంటల చర్చలో రాయబారవర్గమువారు బాగ్‌స్టరు నివేదిక నాధారముచేసికొనిరని తెలియుచున్నది. బర్మాలోనికి వెళ్లుటవల్ల బర్మావారికి ఆర్థికముగా యెట్టినష్టములకలుగలేదని అనుభవమువల్ల తెలియుటచేత బర్మాకువెళ్లు భారతకార్మికులపై యెట్టినియమనిషేధములు విధింప నవసరములేదని వారు చెప్పిరి.

యు. ప్రె.

భారతదేశానికి ఇరాన్ సౌహార్ద రాయబారం

టెహరాన్, ఫిబ్రవరి 17:

ఇండియాప్రభుత్వం ఆహ్వానంపై ఇరాన్ ప్రభుత్వమొక సౌహార్ద శాస్త్రానిక రాయబారమును త్వరలో భారతదేశమునకు పంపనున్నది. ఈ రాయబారము భారతదేశమున నాలుగోరు, అలిఘఢ్, అలహాబాదు, బొంబాయి, హైదరాబాదు, బెంగ్లూరు మదరాసు, ఢిల్లీలకు వెళ్లి యూనివర్సిటీలను దర్శిస్తూ ఒక నెల రోజులు ఉండును.

స్థానిక వార్తలు

రాకపోకలు

మదరాసు, ఫిబ్రవరి 21:—

సర్ మౌరీసుగ్వాయర్, లెఫ్ కర్ణి సి. ఏ. బొమ్మాక్, డబ్ల్యు. డబ్ల్యు - లేడస్‌గారు నిన్నరాత్రి కలకత్తాకు యస్ ఆర్ బ్రిడ్జీగారు కోయంబత్తూరుకు వెళ్లిరి.

ఉద్యోగుల మార్పు

పి. ఎం. నాయకుగారు, ఐ. సి. ఎస్. నర్సాపురం సబుకలక్టరుగ నియమింపబడిరి.

డబ్ల్యు. ఎఫ్. రఫీలుగారు ప్రెసిడెన్సీ పోస్టుఫీసరు పింఛను గైకొనుటకు ముందు ఏప్రిలు 14 నుండి 5 నెలల 20 రోజులు సెలవొందగబడిరి.

"కిరాతార్జునీయం"

బ్రహ్మశ్రీ కె. రాజగోపాలనరుగారు, తిరువళిక్కేణి 586, పైక్రాఫటు వీధియందు మంగళవారం రాత్రి 8-30 గం॥ కిరాతార్జునీయంగూర్చి ఉపన్యసింతురు.

ఆంధ్రవిజ్ఞాన సమితి

"శ్రీ కొండముది గోపాలరాయ శర్మగారు బి. ఎ. రచించిన రాణీరుద్రమనాటకము సర్వహక్కులను విజ్ఞానసమితివారికి ఒసంగు సందర్భమున ఆ నాటకమును ఆంధ్రవీరులకు సమితి భవనమున 22 తేది మంగళవారం సాయంకాలం 5-30 గంటలకు అంతమొసంగుదురు. శ్రీయుత రావుసాహెబు బి. రామసోమయాజులు మదరాసు ప్రభుత్వపు ప్రధాన ఎలెక్ట్రికల్ యినిస్పెక్టరువారు అధ్యక్షత వహింతురు."

పెరోలుపై విడుదల

శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు జనవరి 22 వ తేదీన ఒక నెల పెరోలుపై విడుదలైన డి టి న్యూ కి ప్రభుత్వంవారు యింకో రెండు నెలలు పెరోలు అనుమతించిరి.

టి. వి. గణేశనుగారు డిటిన్యూ, తంజావూరు జెయిలునుండి పెరోలుపై విడుదల చేయబడిరి.

19 వ తేదీన ఆలీపూర్ క్యాంపు జైలు నుండి రామడగు నాంచారయ్య శాస్త్రిగారున్నూ జల్లూరి కనకసత్యనారాయణగారున్నూ విడుదల అయినారు.

భారతీయులకు సరిసమాన పౌరహక్కులు

నెటాలు కాంగ్రెసు తీర్మానం

పెగ్గింగుశాసనం వెంటనే రద్దుచేయాలి

డర్బన్, ఫిబ్రవరి 20:—

భారతీయుల రాజకీయ ప్రతిపత్తికి సంబంధించిన విషయముల గూడ, విచారణీయాంశములలో చేర్చినచో దప్ప, ద. ఆఫ్రికా ప్రభుత్వమువారు భారతీయసమస్యను విచారణ జేయుటకు నియమించిన కమిటీవారితో సహకార మొనర్చరాదని ప్రకటించుచూ, నెటాలు రాష్ట్రీయ భారతకాంగ్రెసు మహాసభ నేటి సమావేశంలో తీర్మానించినది.

విచారణసంఘము యెదుట నెటాలు కాంగ్రెసువారు సాక్ష్యమును దాఖలుచేయునపుడు, భారతీయులకు ఇతరులతో సరిసమానమగు సంపూర్ణ వోటింగు హక్కుల గురించి ఆందోళనమొనర్చును. కాంగ్రెసు ప్రతినిధులు తమ సాక్ష్యములో — భారతీయాభివృద్ధికి ప్రతిరోధముగనున్న చట్టములన్నిటిని, అందు ముఖ్యముగ పెగ్గింగు శాసనమును రద్దుచేయవలెనని వాదించెదరు.

పెగ్గింగు శాసనమును ఖండించుటకు దేశమునం దన్ని ప్రాంతములందును బహిరంగ సభలజరిపి, ఆ శాసనమును రద్దుచేయవలెనని కోరుచు, యూనియన్ ప్రభుత్వమునకు, పెద్ద మహజరును సమర్పించుటకు, కమిటీ వారికి అధికార మొసగిరి.

శ్వేతజాతులు నివసించు ప్రాంతములలో భారతీయులు నివేశనములను గృహములను కలిగియుండరాదను నిషేధము గురించి కాంగ్రెసువారి లేవరకును అనుసరించుచున్న సహకారభావమును గురించి దీర్ఘముగ చర్చ జరిగినపిమ్మట సదరు విధానమును ఆమోదించిరి. భారతీయుల నీ విధముగ దూరముగనుంచు విధానమును తీవ్రముగా ఖండించి యుద్యమకొనవలెనని యు, రాయబారముల సాగింపరాదనియు, కొంద రొకవచనమును ప్రతిపాదించిరి. కాని అధికసంఖ్యాకులచే నిరాకరింపబడెను.

పెగ్గింగు శాసనము అత్యంత అసహ్యకరమైనదనియు, కేవలాన్ ఒడంబడికకును, ప్రజాప్రాతినిధ్యసూత్రములకును విరుద్ధమైన దనియు ఖండించి ఆ శాసనమును వెంటనే రద్దుచేయవలెనని గోరుచు మరియొక తీర్మానము గావింపబడెను. ధూటరు.

మదరాసు రేడియో

22-2-1944 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ. 8-30 మ. 2-10 టి. యస్. సులోచన మ.3-0 రికార్డులు. సా. 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం.5-30 ఆర్. రంజన్ 6-40 జంత్రవాద్యోత్సవం 7-10 సుల్తాన్ మొహిద్దీన్ (సారంగి) 7-45 కె క్రాస్ వినోదప్రదర్శనం (తెలుగు) 8-0 యం. జగన్నాథరావు (వీణ) 8-30 లయచిత్రం 8-45 యం. జగన్నాథరావు (వీణ) రా. 9-45 ఆంగ్లమున పి. ఆర్. రామచంద్రరావు ప్రసంగం. 10-0 ఆర్. రంజన్ రికార్డులు.

మదరాసు 2. ఉ. 7-40; మ. 2-5 తెలుగులో వార్తలు. సా. 6-40 పార్వతీపరిణయము (తెలుగునాటకం) చేబ్రోలు ప్రభాకరశాస్త్రి రచన. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

23-2-1944 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ. 8-30 వి. విచ్చహరి (నాగస్వరం) మ. 1-0 వి. పార్థసారథి. 1-40 రికార్డులు. 2-10 యస్. బాలచందర్ (సితార్) 3-0 రికార్డులు సా. 5-30 వి. విచ్చహరి (నాగస్వరం) 7-10 వి. పార్థసారథి. 7-45 గ్రంథపఠన యం (తెలుగులో జే. రుక్మిణీనాథశాస్త్రి ప్రసంగం) 8-0 చూడామణి. రా. 10-0 యస్. బాలచందర్ (సితార్)

మదరాసు 2. ఉ. 7-40; మ. 2-5 తెలుగులో వార్తలు. సా. 6-45 చరవాణినాటకం. 7-10 తెలుగులో గ్రామీయులకై ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 21:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్టు గిడ్డంగులు) క్రొత్తరకం పెషిన్‌పట్టు. డిటో ఆపీసురకం 72-8-0 టు 73-4-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా 172-0-0 173-0-0 టెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1 కి 19-5-9; కొబ్బరికాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0, 150-0-0; కెండో రకం కొరడాచేరి 95-0-0, 105-0-0; ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం 208-0-0.

చక్కెర: కాన్పూరు 48-3-3, 49-8-3.

బంగారు, వెండి: నవరసు 1-కి (ధోకు ధర) రు.49-3-0; నవరసు 1 కి (బిల్లరధర) 49-4-0; పెట్లా బంగారు తులం 70-4-6; గోల్డు మూసాతు॥ 1 కి 70-12-0; పీసువెండి తులము 100 కి (రెడి) 126-0-0; తులంవెండి 1 కి 1-4-6.

స్వదేశీ మిల్లుసూలు: జపాను పట్టువలె కనబడు సూలు (5 పౌనుల కట్ట) 64/2 విస్పాన్ చలవరకము. స్టాకులేదు మదుర మిల్లు సూలు 20" నెం. (10 పౌనుల కట్ట) బూడిదెరంగు - 16-9-0; 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 12-8-0; 60 నెం. II(5 పౌనులు) బూడిదెరంగు 22 2-0 80 నెం. (5 పౌనులు) స్టాకులేదు

(కోయంబత్తూరు మిల్లుసూలు) మదరాసు ధరలు 20 కంబోడియా (10 పౌ॥ కట్ట) 16-2-0; 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 16-0-0; 40 నెం కామధేను (10పౌ॥) 24-13-6; 60 నెం పయనీరు (5 పౌను) స్టాకులేదు 60 నెం యస్. కొత్తారి (11వ రకం) 23-6-0 80 నెం పయనీరు (5 పౌనులు) స్టాకులేదు 80 నెం 33-5-0; 100 నెం పయనీరు స్టాకులేదు. డిటో యితర రకాలు స్టాకులేదు 28 నెం (10 పౌ) స్టాకులేదు; 30 నెం (10 పౌ) 20-0 0 32 నెం (10 పౌ) 20-12-0.

హిందుసైకిళ్ల స్వంతదారులారా!

మీరు మరో

హిందు సైకిలు

ఉచితముగా పొందుటకు

ఇదిగో మీకో అవకాశము!

1. సీజుక్రింద యుండే సైకిలు నీరియలు నంబరు గమనించండి.

2. ఈ క్రింద నున్న కూపన్ పూర్తి చేయండి గాని, ఒక పోస్టుకార్డుమీద వ్రాసి పంపుడు. అడ్రసు. సైకిలునందలదు ద్రాసి రకము పంపనవలే వీ వంత. అది చూసు చేసిన రెండవార హిందు సైకిలు ఉచితంగా పొందు విధానపు పూర్తి వివరములు ఉచితంగా మీకు పంపబడును.

సైకిలు నం.....
పేరు.....
చిరునామా.....

హింద్‌సైకిల్స్ లిమిటెడ్.. 250, వర్లీ, బొంబాయి.

N384 - COPYRIGHT HAS

కాంగ్రెసుకు అఖండ విజయం

అహమ్మదాబాదు, ఫిబ్రవరి 20:—

అహమ్మదాబాద్ మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసుపక్షం 37 స్థానములను పూర్తిగా సంపాదించినది.

జిల్లాబోర్డునకు గల 47 స్థానములలో 37 స్థానములకు కాంగ్రెస్ అభ్యర్థులే పూర్తిగా ఎన్నుకోబడినారు.

బొంబాయి ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 21:—

జిరిలా ప్రతి మొన్నసాయంత్రం		నేటిమధ్యాహ్నం
మార్చివాయిదా	464-8	
మే	460-8	
జూలై	461-8	
వెండి హాజరు	125-11	125-4
..నెలిక్కెంటుబటువాడా	123-11	123-1
బంగారు హాజరు	71-0	70-15-6
..నెలిక్కెంటుబటువాడా	71-0	70-15-6
పదరసు	49-2	49 2

మీవిడ్డ జబ్బుగానుండి అవస్థపడుచున్నయెడల బి. సి. పి. కజ్జలము.

గ్రైప్ మిక్చర్

దివ్యంగా పనిచేయును.

అజీర్ణము, పిత్తము, బంకవిరేచనములు, పండ్లుపచ్చుకాలమున సాధారణముగ కలుగు జబ్బులు వగయిరా లన్నిటిని పరిహరించును.

BENGAL CHEMICAL.

Calcutta :: Bombay.

పకింపులు: ఎన్. జేశాయి గౌండర్ & కో, 41, బందరు వీధి, మద్రాసు.

మీ వెంట్రుకలను కాపాడుకొనే సాధనము

మీ వెంట్రుకలను కాపాడుకొనుటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

ఆపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన — పేరుకు తగినట్లు పని చేస్తుంది.

ఒటో డిల్ బహార్ (రిజిస్టర్డు)

అతి మనోహరమైన అత్తరు - అసాధారణమైనది. దానితో పోల్చదగినది యింకొకటి లేదు.

సోల్ ఏజంట్లు:—

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2. No. A



నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమందలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.